
TGTEL/25/A3750
... నిజమే ...
# నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితి" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.




ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 169 నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ . శుక్రవారం 15 మే 2026 వెల 4:00

## బీసీ సంక్షేమ శాఖ సలహాదారుగా వి. హనుమంతరావు..


హైదరాబాద్, మే 14 (నిజాయితి):
తెలంగాణ ప్రభుత్వంలో బీసీ సంక్షేమ శాఖ సలహాదారుగా సీనియర్ కాంగ్రెస్ నేత వి. హనుమంతరావు నియామకంపై శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.బీసీ వర్గాలకు చెందిన వి. హనుమంతరావును ఈ కీలక పదవిలో నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు కాంగ్రెస్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తోందని అంబర్ పేట్ ఇంచార్జ్ రోహిన్‌రెడ్డి అన్నారు. బీసీ వర్గాల సంక్షేమం కోసం హనుమంతరావు చేసిన కృషి, అనుభవానికి గౌరవంగా ఈ పదవి దక్కిందని పేర్కొన్నారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా వి. హనుమంతరావు గారు( బీసీ అభివృద్ధి, సంక్షేమ శాఖ) బాధ్యతలు స్వీకరించారు
ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, సీనియర్ నాయకులు మాజీ మంత్రి జానా రెడ్డి గారు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.






## రోడ్లపై అక్రమ పార్కింగ్‌లకు చెక్ ... ?
## తెలంగాణాలో కొత్త పార్కింగ్ పాలసీ! ప్రభుత్వానికి డ్రాఫ్ట్

హైదరాబాద్, మే 14 (నిజాయితి):
తెలంగాణా లో రోడ్లు ఎన్ని ఉన్నా సరే ట్రాఫిక్ కష్టాలు మాత్రం తప్పటం లేదు. ఎక్కడికి వెళ్ళినా వాహనాల పార్కింగ్ పెద్ద సమస్యగా ఉంది. ఎక్కడ పడితే అక్కడ రోడ్లమీద అక్రమ పార్కింగ్ చేసే వాళ్ళ సంఖ్య బాగా పెరిగిపోయింది. ఈ అక్రమ పార్కింగ్ లకు చెక్ పెట్టటం కోసం, అలాగే ట్రాఫిక్ జామ్ ను తగ్గించడం, రోడ్డుప్రమాదాలను నివారించడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కొత్త పార్కింగ్ పాలసీని తీసుకువస్తోంది.
డ్రాఫ్ట్ పాలసీని సిద్ధం చేసిన రవాణా శాఖ రవాణా శాఖ ఈ మేరకు డ్రాఫ్ట్ పాలసీని సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించింది.ప్రభుత్వం ఆమోదం తర్వాత ఈ డ్రాఫ్ట్‌ను ప్రజల అభిప్రాయాలు, సూచనలు, అభ్యంతరాల కోసం వెబ్‌సైట్‌లో ప్రకటించనుంది. ఈ పాలసీ ప్రకారం రోడ్లు, ఫుట్‌పాత్‌లు, నో-పార్కింగ్ జోన్‌లలో వాహనాలు పార్క్ చేస్తే వెంటనే టోవ్ చేయబడతాయి.టోవింగ్ చార్జీలు, రోజువారీ పార్కింగ్ ఫీజుతో సహా చెల్లించాల్సి ఉంటుంది.
రోడ్డుపై వాహనాలను వదిలేస్తే జరిగేదిదే బ్రేక్‌డౌన్ అయిన వాహనాలను కూడా రోడ్డుపై వదిలేస్తే టోవ్ చేసి చర్యలు



తీసుకోబడతాయి. వాహనం విడుదల చేయడానికి ముందు అన్ని పెండింగ్ చాలాన్లు, జరిమానాలు క్లియర్ చేయాలి. 30-45 రోజుల్లో వాహనం క్లెయిమ్ చేయకపోతే వేలం వేయబడవచ్చు. కాబట్టి వాహనదారులు ఎవరైనా సరే రోడ్డుపై తమ వాహనాల విషయంలో నిర్లక్ష్యంగా ఉండకూడదు. రోజువారీ పార్కింగ్ ఫీజు డ్రాఫ్ట్ ఇలా పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్) ద్వారా నగరాలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక పార్కింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని కూడా ఈ డ్రాఫ్ట్ లో ప్రతిపాదన చేశారు. ప్రతిపాదిత రోజువారీ పార్కింగ్ ఫీజు డ్రాఫ్ట్ చూసినట్లయితే టూ-వీలర్లు (బైకులు)20 నుండి 30 రూపాయలు, ఆటోలు 35 నుండి 50 రూపాయలు, కార్లు 60 నుండి 80 రూపాయలు, బస్సులు 200 నుండి 300 రూపాయలుగా ఉంది.
ట్రాఫిక్ సమస్యలు తగ్గి, రోడ్డు భద్రత మెరుగుపడేలా చర్యలు ఈ ఫీజు పట్టణ, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల ప్రకారం ఫీజు మారవచ్చు. ఈ కొత్త నిబంధనలు రోడ్లపై పార్కింగ్ చేసే వారికి షాక్ ఇచ్చి, వారు నియమిత పార్కింగ్ స్థలాలను ఉపయోగించేలా ప్రోత్సహిస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, రోడ్డు భద్రత మెరుగుపడే అవకాశం ఉంది.

నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న వారికి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.




TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
నిజాలను నిర్భయంగా
ప్రజల ముందుకు తీసుకు వెళ్లే
తెలుగు దినపత్రికతో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని
జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను
వివరాలకు సంప్రదించండి
9441946907

శుక్రవారం
మే 15, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# ఎన్టీఆర్ మహిళా కళాశాలలో ప్రజా పాలనప్రగతి కార్యక్రమాలు విజయవంతం





**మహబూబ్‌నగర్, మే 14 (నిజాయితి):** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 4వ రోజు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్, హెల్త్ క్యాంప్, కంటి పరీక్షలు, పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులు ఆధునిక నైపుణ్యాలు నేర్చుకుని భవిష్యత్తుకు సిద్ధం కావాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సన్మానించారు. హెల్త్ క్యాంప్‌లో సుమారు 200 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొని వైద్య సేవలు పొందారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న అలుమ్నీ తమ అనుభవాలను పంచుకుని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ అనురాధ, కన్వీనర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో నెంబర్-1 రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది - వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



**వనపర్తి, మే 14 (నిజాయితి):** తెలంగాణను విద్యారంగంలో దేశంలో నెంబర్-1 రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం పెబ్బేరు పట్టణంలో మోడల్ అంగన్వాడీ కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి లు ముఖ్య అతిథులుగా హాజరై మోడల్ అంగన్వాడీ కేంద్రాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పెబ్బేరు మండలంలో ఏబిడి లిక్కర్ ఫ్యాక్టరీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద రూ. 49 లక్షల నిధులతో మండల పరిధిలో 13 అంగన్వాడీ కేంద్రాలను ఆధునికరించి మోడల్ అంగన్వాడీ కేంద్రాలుగా తీర్చిదిద్దారు. గురువారం ప్రారంభించిన వాటిలో పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి మండల పరిషత్ పాఠశాల ఆవరణలో ఉన్న మోడల్ అంగన్వాడీ కేంద్రం, పెబ్బేరు లోని రెండో వార్డులో అంగన్వాడీ కేంద్రం, చెలిమిల్లలో ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని 2వ వార్డులో ఏర్పాటు చేసిన మోడల్ అంగన్‌వాడీ కేంద్రంలో ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో తెలంగాణను విద్యారంగంలో నెంబర్-1 రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహార పథకం త్వరలోనే అమలు చేయనున్నట్లు తెలిపారు. సన్న బియ్యం, మెస్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలు పెంపు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా పెట్టుబడులు పెడుతోందని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని కోరారు. అలాగే ఏబిడి కంపెనీ వారు సీఎస్ఆర్ నిధుల కింద రెండు శాతం నిధులను, పెబ్బేరు మండలంలో విద్యారంగం మరియు పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పాఠశాలలకు కాంపౌండ్ వాల్, రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే విధంగా వారు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏ బీడీ లిక్కర్ కంపెనీ ఆధ్వర్యంలో పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండల పరిధిలో 13 అంగన్వాడి కేంద్రాలను మోడల్ అంగన్వాడీ కేంద్రాలుగా తీర్చిదిద్దడం అభినందనీయమని తెలిపారు. ఈ సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను మోడల్ అంగన్వాడీలుగా తీర్చిదిద్దినందుకు ఏబీడీ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సౌకర్యాలను ప్రజలు సంరక్షించుకోవాలని బాగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏబిడి లిక్కర్ కంపెనీ డైరెక్టర్ రాజేష్, కంపెనీ ప్రతినిధులు ఉమాశంకర్, వెంకటేశ్వర్ రెడ్డి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ సుమిత్ర, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అమర్నాథ్ యాత్రికులకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు

## ఆరోగ్య ధృవీకరణ పత్రాలు అందజేత.

## సూపరిడెంట్ డాక్టర్ టి. ఉషారాణి.



**నాగర్‌కర్నూల్, మే 14 (నిజాయితి):** నాగర్ కర్నూల్ జిల్లా నుండి అమర్నాథ్ యాత్రకు వెళుతున్న భక్తులకు కావలసిన ధృవీకరణ పత్రాలు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో గురువారం నాడు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి అమర్నాథ్ యాత్రకు వెళ్ళుటకు ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్లు ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ టి. ఉషారాణి తెలిపారు. అమర్నాథ్ వెళ్తున్న యాత్రికులను స్వయంగా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరిడెంట్ పరీక్షించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారికి పలు ఆరోగ్య సూచనలు చేశారు. అమర్నాథ్, కేదార్నాథ్ , చార్ ధాం వెళ్తున్న భక్తులు వారికి ఆరోగ్య దృవీకరణ పత్రాలు అన్ని పరీక్షలు నిర్వహించి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మోనాదేవి, డాక్టర్ నికిత,సహాయ సంచాలకులు సీజే వసంత్ కుమార్,ఆర్.ఏం.ఓ.డాక్టర్ ప్రశాంత్,నర్సింగ్ సూపరిడెంట్ మంజుల,పద్మ,హెల్ప్ డెస్క్ఇంచార్జ్ టి.యాదగిరి,నర్సింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 108లో ప్రసవం తల్లీ బిడ్డా క్షేమం



**నాగర్‌కర్నూల్, మే 14 (నిజాయితి):** పెద్దాపురం గ్రామానికి చెందిన శ్రీలతకు ఈరోజు రాత్రి 1:50 గంటలకు నొప్పులు రావడంతో 108 కి కాల్ చేయగా, మార్గమధ్యంలో నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్‌ను మధ్యలోనే ఆపి సురక్షితంగా డెలివరీ నిర్వహించారు. మగ బిడ్డ జన్మించగా, తల్లి & శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు. ఈ డెలివరీని విజయవంతంగా నిర్వహించిన జుమీ మల్లికార్జున్, పైలట్ శ్రీనివాస్ నాగర్‌కర్నూల్ 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు అభినందించారు.

## ప్రతి ఇల్లు ఒక లైబ్రరీగా మారి జ్ఞాన సమాజం దిశగా సాగాలి : రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి

# సమాజంలో మార్పు రావాలంటే గ్రంథాలయాల అభివృద్ధి అత్యంత అవసరం


- తెలంగాణలోనే మొదటి డిజిటల్ లైబ్రరీ వనపర్తిలో ఏర్పాటు చేసుకున్నాం, వనపర్తి లో లైబ్రరీల అభివృద్ధికి ఎల్లప్పుడు సహకరిస్తాం - వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి
- విద్య అనేది ఎవరు దోచుకోలేని సంపద - రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి
- సమాజంలో మార్పు రావాలంటే గ్రంథాలయాల అభివృద్ధి అత్యంత అవసరం - రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి

**వనపర్తి, మే 14 (నిజాయితి):** గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయంలో కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై నూతన మొదటి అంతస్తును ప్రారంభించారు. కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి , తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి , జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తదితరులు పాల్గొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు గ్రంథాలయ నూతన మొదటి అంతస్తును ప్రారంభించిన అనంతరం సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం అతిథులతో కలిసి కొత్త అంతస్తును పరిశీలించి, గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. డిజిటల్ లైబ్రరీతో పాటు గ్రంథాలయ ఆవరణను సందర్శించి అక్కడ కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే గ్రంథాలయాల అభివృద్ధి అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఇల్లు ఒక లైబ్రరీగా మారాలని, కుటుంబ ఖర్చుల్లో కొంత భాగాన్ని పుస్తకాల కొనుగోలుకు వెచ్చిస్తే జ్ఞాన సమాజ నిర్మాణానికి దోహదం అవుతుందని పేర్కొన్నారు. శాలువాలు, బొకేలకు ఖర్చు చేసే సంస్కృతికి స్వస్తి చెప్పి, ఆ డబ్బుతో పుస్తకాలు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రూ.10 లక్షలతో విలువైన పుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచుతామని, శాలువాలు బొకేలకు వెచ్చించే ఖర్చును పుస్తకాలపై పెట్టి వాటిని డొనేషన్ ద్వారా గ్రంథాలయాలకు అందించే కార్యక్రమాన్ని చేపడతామని చెప్పారు. సాంస్కృతిక శాఖ ద్వారా గ్రంథాలయ అభివృద్ధికి రూ.1 కోటి నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే పుస్తకాల కొనుగోలుకు రూ.10 లక్షలు కేటాయిస్తామని వెల్లడించారు. వనపర్తి విద్యకు నిలయంగా పేరొందిందని, ఇక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. విద్యా, క్రీడా రంగాలకు అధికంగా నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రంథాలయ మొదటి అంతస్తును ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. వనపర్తికి "చదువుల పర్తి"గా ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. గ్రంథాలయంలో అనేక ఆధునిక సౌకర్యాలు కల్పించామని, తెలంగాణలో తొలి డిజిటల్ లైబ్రరీని వనపర్తిలోనే ప్రారంభించామని పేర్కొన్నారు. వనపర్తిలో అన్ని రకాల ఉన్నత విద్యా సంస్థలు ఉన్నాయని, నవోదయ విద్యాలయాన్ని కూడా తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మెస్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలు పెంచామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తిలోనే చదువుకున్నారని, విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తున్నారని అన్నారు. పర్యాటక, సాంస్కృతిక శాఖల నుంచి చెరో కోటి రూపాయల నిధులు కేటాయించాలని మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. అలాగే లైబ్రరీ వద్ద హైమాస్ట్ లైట్లు తదితర సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. వనపర్తి చరిత్రను ప్రస్ఫుటించే విధంగా లైబ్రరీలను అభివృద్ధి చేసుకుందామని తెలియజేశారు. జి2ల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ యువత అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖాళీ సమయంలో పుస్తకాలు చదివే అలవాటు పెంపొందించుకోవాలని, గ్రంథాలయంలో అవసరమైన సౌకర్యాల కల్పనకు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఫర్నిచర్ ఏర్పాటుకు కూడా సహకారం అందిస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ వనపర్తి అంటేనే "విద్యపర్తి"గా ప్రసిద్ధి చెందిందన్నారు. ఉమ్మడి జిల్లాలోని అనేక మంది విద్యార్థులు వనపర్తికి వచ్చి చదువుకునేవారని గుర్తుచేశారు. ఇంత మంచి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. డబ్బును దోచుకోవచ్చు కానీ చదువును



ఎవరూ దోచుకోలేరని అన్నారు. గ్రంథాలయానికి మంచి పుస్తకాలను తాను డొనేట్ చేస్తానని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వనపర్తిలో గ్రంథాలయ సంస్థ మొదటి అంతస్తు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. పబ్లిక్ రీడింగ్ రూమ్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.
జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో డైనింగ్ హాల్ సహా ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించాలని మంత్రిని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ లైబ్రరీకి రోజు 300 నుంచి 400 మంది విద్యార్థులు చదువుకోడానికి వస్తుంటారని వారికి సౌకర్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అదేవిధంగా కొత్త మండలాల్లో కూడా లైబ్రరీలో ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాద్, వనపర్తి మున్సిపల్ చైర్పర్సన్ మాధవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట




**జడ్చర్ల, మే 14 (నిజాయితి):** జడ్చర్ల పట్టణంలోని పి ఎం శ్రీ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల సిబ్బంది కలిసి విద్య ప్రాముఖ్యత, పాఠశాల హాజరు, పరిశుభ్రత , ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మండల విద్యాధికారి కె. మంజులాదేవి పాల్గొని విద్యార్థులకు నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, శుభ్రత , ఉన్నత లక్ష్యాల సాధనపై మార్గదర్శనం చేశారు. తల్లిదండ్రులతో నిర్వహించిన పి టి ఎం సమావేశంలో విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన పాఠశాల సిబ్బందిని ఎం ఇ ఓ మంజులాదేవి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజ , ఉర్దూ మాధ్యమ ప్రధానోపాధ్యాయురాలు కౌసర్ , ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు , విద్యార్థులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉపకార వేతనాల చెక్కుల పంపిణీ



**కల్వకుర్తి, మే 14 (నిజాయితి):** విద్యా వారోత్సవాల్లో భాగంగా గురువారం కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శార్వాణి ఆధ్వర్యంలో 2024లోపు డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులకు ఉపకార వేతనాల చెక్కులను పంపిణీ చేశారు.
కళాశాల అధ్యాపకులు శ్యాంసుందర్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ జి. పుష్పలత విద్యార్థులకు చెక్కులను అందజేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఉపకార వేతనాల చెక్కులను పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులకు వారి గ్రామాలకు వెళ్లి అందించారు.
ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపకార వేతనాలను ఉన్నత విద్యాభ్యాసానికి వినియోగించుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.

# మాజీ కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డికి ఘన సన్మానం



ప్రశాంత్ రెడ్డిని సన్మానిస్తున్న కాలనీవాసులు

**జడ్చర్ల, మే 14 (నిజాయితి):** మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు మాజీ కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి గత ఐదేళ్లలో అందించిన విశేష సేవలకు గుర్తింపుగా పద్మావతి కాలనీ వాసులు ఆయనను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధిలో ప్రశాంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని, ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించే గుణం ఆయనను ఆదర్శ నాయకుడిగా నిలబెట్టిందని కొనియాడారు.
అనంతరం ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు ప్రజాసేవ అనేది ఒక పవిత్ర యజ్ఞమని, పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించడమే తన లక్ష్యమని తెలిపారు. డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశానని, వార్డు ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తానని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నందివడ్డేమాన్‌లో విద్యార్థులచే

# బడిబాట ర్యాలీ... ఉత్తమ విద్యార్థులకు ఘన సన్మానం...



**బిజినేపల్లి, మే 14 (నిజాయితి):** బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో విద్యా వారోత్సవలలో భాగంగా గురువారం నాడు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి, గ్రామరచ్చకట్ట వద్ద సమావేశాన్ని నిర్వహించినట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. మురళీమోహన్ ఆచార్యులు తెలిపారు.ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలలో ప్రవేశం తీసుకొని విద్యను అభ్యసించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రస్తుత విద్యా విధానంలో అధునాతన పద్ధతులు ఈ పాఠశాలలో అమలుపరుస్తున్నట్లు ఆయన తెలిపారు.10 వతరగతిలో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు శాలువాలతో ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నాగరాజు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మైబమ్మ,ఉపాధ్యాయులు హనుమంత్ రెడ్డి,కృష్ణ కుమార్,ఎండి హుస్సేన్,సతీష్ రెడ్డి,శేఖర్, రాములు,విద్యార్థులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్‌కు తల్లిదండ్రుల సహకారం కీలకం

## - ప్రిన్సిపాల్ మదన్ మోహన్

### ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఘనంగా విద్యా వారోత్సవాలు



**నాగర్‌కర్నూల్, మే 14 (నిజాయితి):** ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. వారోత్సవాల భాగంగా నాల్గవ రోజు నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కళాశాల అభివృద్ధికి వారు అందించిన సహకారాన్ని గుర్తిస్తూ శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు.
ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మదన్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించి ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని కోరారు. అలాగే పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను ప్రస్తుత విద్యార్థులతో పంచుకోవడం ద్వారా వారికి మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు. కళాశాల అభివృద్ధికి తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ మహమ్మద్ ఇర్ఫాన్ కళాశాల అధ్యాపకులు అంజయ్య, వనిత, ఉమాదేవి, రామకృష్ణ, శైలజ విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి పనులను ఆకస్మిక తనిఖీ, గ్రామీణాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి,

# గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు,

## నాగర్‌కర్నూల్ జిల్లా ఉరుకొండ మండల గ్రామాల్లో అభివృద్ధి పనుల పరిశీలన, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,



**నాగర్‌కర్నూల్, మే 14 (నిజాయితి):** జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని నాగర్‌కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం రాచాలపల్లి, రేవల్లి, గుడి గాని పల్లి గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను గురువారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, తోకలిసి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,ఉదయం ఏడు గంటలకే గ్రామాలకు చేరుకున్న అధికారులు గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించి పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.
గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్, పనులు వేగంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ సామగ్రి సరఫరా, సాంకేతిక సహాయం విషయంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.
అనంతరం గ్రామాల్లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనులను శాశ్వత పరిష్కారంగా చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా డ్రైనేజ్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేలా నాణ్యమైన నిర్మాణం చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.
మిషన్ భగీరథ తాగునీటి సరఫరా వ్యవస్థను కూడా పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా పైప్‌లైన్ వ్యవస్థను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.
గ్రామాల్లో సీసీ రోడ్ల పనులను మంజూరుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూడ.. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రజాధనం వృథా కాకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు.
ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూడడ. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా గ్రామాల్లోకే వెళ్లి తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు.
ప్రభుత్వ పథకాల ద్వారా పేదలకు ఇళ్లు, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు అందించడం ద్వారా గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని, అధికారులు ప్రజలతో సమన్వయంతో పనిచేసి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు.
గ్రామ పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు పలు సమస్యలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై స్పందించిన అధికారులు సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, పీడీ హౌసింగ్ సంగప్ప, డీపీవో శ్రీరాములు, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, ఉరుకొండ తహసీల్దార్ యూసుఫ్ అలీ, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శుక్రవారం, మే. 15, 2026

TGTEL/25/A3750 ... నిజమే ...

నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# బండి భగీరథ్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ మధ్యంతర బెయిల్‌పై తీర్పు

**హైదరాబాద్ :**బండి భగీరథ్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. మధ్యంతర బెయిల్‌పై తీర్పు వెలువరిస్తామని ప్రకటించింది. ముందస్తు బెయిల్‌పై వచ్చేవారం విచారిస్తామని వెల్లడించింది. అనంతరం విచారణను ఇవాళ వాయిదా వేసింది. ఇవాళ బండి బగీరథ్ తరపు న్యాయవాది తమ వాదనలు వినిపించారు. 2021లో డ్రైవింగ్‌లో బాధితురాలు పట్టుబడినప్పుడు పోలీసుల ఛార్జ్‌షీట్‌లో వయస్సు 15 ఏళ్లుగా ఉందన్నారు. తాజాగా పోక్సో కేసులో బాధి తురాలి వయసు విషయంలో స్పష్టత లేదన్నారు. ఒక్కో ధ్రువపత్రంలో ఒక్కో రకమైన జన్మతేదీ ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఛార్జ్‌షీట్, పాన్‌కార్డులో జన్మతేదీలు ఒక్కోలా ఎందుకున్నాయని హైకోర్టు ప్రశ్నించింది. ఈ సందర్భంగా బాధితురాలి బర్త్? సర్టిఫికెట్లను పరిశీలించాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది.లాయర్ సంయమనంతో వ్యవహరించాలి : బండి భగీరథ్‌ను క్రిమినల్ అని బాధితురాలి తరపు న్యాయవాది సంబోధించడంతో పిటిషనరల్ తరఫు లాయర్ తీవ్ర




అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇరువురి మధ్య వాగ్వాదంతో జడ్జి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నేరనిరూపణ అయ్యేంతవరకు నేరస్తుడు అనకూడదని హైకోర్టు పేర్కొంది. లాయర్లకు సంయమనం లేకపోతే పిటిషన్?ను మరో బెంచ్‌కు మార్చుకోవచ్చని సూచించింది. ఇరువైపులా న్యాయవాదులు సంయమనంతో వ్యవహరించాలని ఆదేశించింది.తప్పుడు ఆరోపణలతో కేసులు నమోదు చేశారు : పిటిషనర్‌కు అన్ని కేసుల్లా కాకుండా ప్రత్యేకంగా బెయిల్ ఎందుకు అడుగుతున్నారని విచారణ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరపు న్యాయవాది బదులిస్తూ బండి భగీరథ్ ఎలాంటి ప్రత్యేక హోదాలో బెయిల్? పిటిషన్ దాఖలు చేయలేదన్నారు. 15-18 ఏళ్ల బాలిక బాధితురాలుగా ఉంటే బెయిల్ ఇవ్వొచ్చని తీర్పులు ఉన్నాయని వాదనలు వినిపించారు. భగీరథ్‌పై తప్పుడు ఆరోపణలతో కేసులు నమోదు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. బాధితురాలి తల్లి ఫిర్యాదులో 4 సంఘటనలను పేర్కొన్నారని, వాటి కంటే ముందు, తర్వాత కూడా ఫోన్లలో మాట్లాడుకున్నారని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. గంటల తరబడి పిటిషనర్, బాధితురాలు ఫోన్లలో మాట్లాడుకున్నారని వివరించారు. మొదట ఎఫ్ఐఆర్‌లో నిందితుడిపై 7 ఏళ్ల కంటే తక్కువ శిక్ష పడే సెక్షన్లు నమోదు చేశారా అని హైకోర్టు ప్రశ్నించింది. ఈనెల 8న బాధితురాలి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేశామని హైకోర్టుకు పీపీ తెలిపారు. కేసు నమోదైన మరుసటి రోజు బాధితురాలి వాంగ్మూలం తర్వాత దర్యాప్తు అధికారి సెక్షన్లు మార్చారని వివరించారు. ఘటన జరిగిందని చెబుతున్న నాలుగున్నర నెలల తర్వాత పీఎస్‌లో ఫిర్యాదు చేశారని భగీరథ్ లాయర్ వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు మధ్యంతర బెయిల్‌పై తీర్పు వెలువరిస్తామని పేర్కొంది. ముందస్తు బెయిల్‌పై వచ్చేవారం విచారిస్తామని వెల్లడించింది.

# కేటీఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషనర్ కీలక భేటీ.. పెట్టుబడులపై చర్చ





**హైదరాబాద్, మే14 :** మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని ) భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు పరిశ్ర మలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడారు. తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా తీసుకునే చర్యలపై చర్చించారు. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీపై సంతోషం వ్యక్తం చేశారు కేటీఆర్. ఈ భాగస్వామ్యం ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు, సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం




**హైదరాబాద్, మే 14:** సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టారు. 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్లను మహిళలు నడపనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్ల నిర్వహణ కోసం మహిళలకు అవకాశం కల్పించారు. ఇప్పటికే 13 మంది మహిళా ఉద్యోగులు.. భారీ వాహనాల డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేశారు. సిరిసిల్లలోని తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ ద్వారా మహిళలకు ఉచితంగా ఈ శిక్షణ అందించారు. త్వరలో విడుదల కానున్న డంపర్ ఆపరేటర్ పోస్టుల్లో మహిళలకు అవకాశం ఇవ్వనున్నారు. పురుషులకు మాత్రమే పరిమితమైన ఉద్యోగాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఇప్పటికే బెల్లంపల్లి ఖైరీగూడ గనిలో మహిళలతోనే బ్లాస్టింగ్ విభాగం నిర్వహణ చేపట్టారు. సింగరేణిలో తొలి మహిళా రెస్క్యూ జట్టును అధికారులు ఏర్పాటు చేశారు.

# పీఎంజే జువెల్లరీ దోపిడీ కేసు : జైలు నుంచే ఆపరేట్ - నిందితుల ముఠా చాలా ఫేమస్

**కరీంనగర్:**రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కరీంనగర్‌లోని పీఎమ్‌జే జువెల్లరీ దుకాణం దోపిడీ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు సీపీ గౌస్? ఆలం వెల్లడించారు. (ఈ చోరీ కేసు ఒక రకంగా చెప్పాలంటే ఖాకీ సినిమాను పోల్చి చూస్తే చాలా సరిగ్గా కనెక్ట్? అవుతుంది.) ఈ ఘటనలో మొత్తం 161 తులాల బంగారం (112 క్యారెట్ల వజ్రాభరణాలు) చోరీ చేశారని తెలిపారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు.ప్రధాన నిందితుడిగా సుబోధ్ సింగ్ : బంగారం వ్యాపారితో పాటు నిందితులను అరెస్టు చేశామని సీపీ వివరించారు. దోపిడీ తర్వాత రైలు, బస్సు ద్వారా తప్పించుకునేందుకు యత్నించినట్లు తెలిపారు. ఈ దోపిడీ కేసులో సుబోధ్ సింగ్ అనే వ్యక్తిని ఈ గ్యాంగ్‌కి మాస్టర్ మైండ్‌గా గుర్తించామన్నారు. కరీంనగర్‌లో దోపిడీ చేయడానికి రెండు నెలల క్రితమే 4 ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించి దోపిడీ చేసినట్లు తెలిపారు.తెలంగాణలో ఇలాంటి చోరీ మొదటిసారి : బిహార్, బెంగాల్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో సుబోధ్ సింగ్, అతని ముఠా పలు రకాల చోరీలు చేసిందన్న సీపీ, తెలంగాణలో ఇలాంటి దోపిడీ జరగడం ఇదే మొదటిసారి



అని తెలిపారు. నిందితులు కరీంనగర్?కు సమీపంలోని ధర్మపురిలో ఆశ్రయం పొందారని, ఇప్పటి వరకు వారి నుంచి రూ.51 వేలు, 2 మొబైళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న నిందితుల కోసం తమ పోలీసు బృందాలు గాలిస్తున్నాయని, ఈ చోరీలో మొత్తం 13 మంది నిందితులు పాల్గొన్నట్లు చెప్పారు. వారు ధర్మపురి వద్ద వాహనాలు వదిలి 3 బృందాలుగా విడిపోయి పారిపోయారని వెల్లడించారు.“ విచారణలో తెలిసింది ఏంటంటే నిందితులకు ఎవరో సాయం అందించారు. దీని కారణంగానే వారు రాష్ట్రం దాటి పారిపో యారు. ఇందులో ప్రధాన నిందితుడు రఘునా థ్ కర్మాకర్‌గా (పశ్చిమబంగాల్ రాష్ట్రం) గుర్తిం చాం. రఘునాథ్ ఈ చోరీ ముఠాకు లీడర్. అతన్నీ అరెస్టు చేశాం. ఇది చాలా పెద్ద ప్రొపె షనల్ గ్యాంగ్. ఇది ఒక క్రిమినల్ ఎంటర్‌ప్రైజ్ లాంటిది. ఈ గ్యాంగ్?కు మరో మాస్టర్ మైండ్ సుబోధ్ సింగ్(బి హార్). సుబోధ్ సింగ్ ప్రస్తుతం జైల్లో ఉన్నాడు. ఇతని సూపర్‌విజన్‌లో ఈ ప్లాన్ చేశారు. సుబోధ్? సింగ్? ముఠా గురించి గూగుల్‌లో వెతికితే మీకు తెలిసిపోతుంది. వీరు అంత ఫేమస్. ఇప్పటి వరకు నిందితుల నుంచి రూ.51 వేలు, 2 మొబైల్ ఫోన్లు, 2 సిమ్? కార్డులు, నకిలీ ఆధార్ కార్డ్స్‌ను సీజ్ చేశాం. ఇంతకు ముందే ధర్మపురిలో ఓ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నాం. నిందితుల కోసం వేరు వేరు రాష్ట్రాలో మా టీమ్స్ వెతుకుతున్నాయి

# ఒకే ప్రయాణం రోజుకో ఛార్జీ ఆర్టీసీ టికెట్ ధరలతో గందరగోళం

**హైదరాబాద్ :**నగరంలో ఆర్టీసీ బస్సు ఛార్జీల వల్ల ప్రయాణికుల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. బస్సు ఛార్జీలు స్థిరంగా ఉండటం లేదు. ఒకరోజు ఒకలా, మరో రోజు మరోలా ఛార్జీలు వసూలు చేయడం ద్వారా ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.గచ్చిబౌలి నుంచి ఆర్సీపురం వెళ్తున్న ఒక వ్యక్తికి గందరగోళ పరిస్థితి ఎదురైంది. ముందురోజు టికెట్ ధర రూ.45 ఉండగా, మరుసటి రోజు అదే ప్రయాణానికి రూ.50 వసూలు చేశారు. దీంతో ఆ వ్యక్తి అయోమయానికి గురయ్యాడు. మరో వ్యక్తి సికింద్రాబాద్ నుంచి మల్కాజ్‌గిరి వెళ్తున్నాడు. ముందురోజు రూ.25 తీసుకున్నారు. తర్వాత రోజు రూ.35 తీసుకున్నారు. ఒక ఫేర్ స్టేజీ నుంచి మరో ఫేర్ స్టేజీ మధ్యలో ఉండే రిక్వెస్ట్ స్టాప్‌లకు అంతే ఛార్జీలుంటున్నాయి. కొందరు కండక్టర్లు స్టేజీలు మార్చి టికెట్‌లు ఎక్కువ ధరకు ఇస్తున్నారంటూ కూడా ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రయాణం చాలా



దూరంగా ఉంటే ఛార్జీలకు సంబంధం లేకుండా టికెట్?లు తీసుకోవాల్సి వస్తుందని ఆరోపణలు ఉన్నాయి.మెట్రోలో టికెట్ ధరలు ఇలా : రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి హైదర్‌గూడ 14 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ మెట్రో ఎక్స్‌ప్రెస్‌కు రూ.40 ఛార్జీ వసూలు చేస్తారు. మైండ్‌స్పేస్ నుంచి మెహిదీపట్నం దూరం 10 కి.మీ. ఉంది. ఇక్కడ కూడా టికెట్ ధర రూ.40. గ్రేటర్ హైదరాబాద్‌పరిధిలో నడిచే ఆర్టీసీ బస్సుల్లో గత సంవత్సరం అక్టోబరు మొదటి వారంలో టికెట్ ధరను పెంచారు. మొదటి మూడు స్టేజీలకు రూ.5, నాలుగో స్టేజీ నుంచి చివరి దాకా రూ.10 పెంచినట్టు ఆర్టీసీ ప్రకటించింది. పెంచిన ఛార్జీలతో సిటీ ఆర్డినరీ, ఈ - సిటీ ఆర్డినరీ (ఎలక్ట్రిక్) బస్సుల్లో ఛార్జీలు సుమా రుగా సమానంగానే ఉన్నాయి. మెట్రో ఎక్స్‌ప్రె స్, ఈ - మెట్రో ఎక్స్?ప్రెస్?, మెట్రో డీలక్స్, ఈ-మెట్రో ఏసీ బస్సుల్లో ఛార్జీల్లో కొంచెం తేడాలున్నాయని ఆర్టీసీ తెలిపింది. ఎలక్ట్రిక్ మెట్రో ఏసీ సర్వీసుల్లో టికెట్ రేట్లు : ఎలక్ట్రిక్ మెట్రో ఏసీ సర్వీసుల్లో టికెట్ రేట్లను మార్చిలో తగ్గించారు. ఈ టికెట్ తగ్గింపు ధరలు మే నెల వరకు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్ లాంటి నగరంలో ప్రస్తుతం 275 మెట్రో డీలక్స్ బస్సులు 255 ట్రిప్పులు, 90 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు 731 ట్రిప్పులు తిరుగు తాయి. వీటిలో 60 శాతానికి పైగా ఆక్యుపెన్సీ లేదు. ఇప్పుడున్న ధరలను సవరించాలని ఆర్టీసీ నిర్ణయించింది. మెట్రో డీలక్స్? బస్సులో గతంలో నాలుగు కిలోమీటర్ల ప్రయాణానికి రూ.30 టికెట్ ఉండేది. దాన్ని రూ.25కు తగ్గించారు. ఇంక ఈ - మెట్రో ఏసీ సర్వీసులో రూ.35 ఉంటే దాన్ని ఇపుడు రూ.25 తగ్గించారు.డిజిటల్ పే చేసేటపుడు సమస్యలు : గ్రేటర్ హైదరాబాద్‌లో ఆర్టీసీ బస్సుల్లో ఇంటెలిజెంట్ టికెటింగ్ మెషీన్లు (ఐ-టిమ్?) ప్రవేశపెట్టి సంవత్సరం అవుతుంది. అయినప్పటికీ టెక్నికల్ సమస్యలు ఎదురవ ౖతున్నాయి. ఆర్టీసీ బస్సులో టికెట్ కోసం యూ పీఐ చేసేటపుడు దాదాపుగా 30 నుంచి 40 సెకన్ల టైం పడుతోంది. దీంతో ప్రయాణికులకు ఐ - టిమ్? ప్రక్రియ చాలా ఇబ్బంది పెడుతు ంది. అందువల్ల బస్సులో టికెట్ తీసుకోవడం కోసం ఎక్కువ సేపు వేచి ఉండాల్సి వస్తోంది. ఈ సమస్యలతో డిజిటల్ సంఖ్య ఇంకా ఆశించిన స్థాయిలో పెరగట్లేదు.

# వరి, మొక్కజొన్న, జొన్న కొనుగోళ్లలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలం

**నిర్మల్, మే 14 :** వరి, మొక్కజొన్న, జొన్న కొనుగోళ్లలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని బీజేపీ శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. పంటల కొనుగోళ్లు చేయకపోవడంతో ప్రతిరోజూ రైతులు ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు కనీసం 40శాతం కూడా పంటల కొనుగోళ్లు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఈరోజు (గురువారం) నిర్మల్ జిల్లాలో రైతు ధర్నాలో మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పంట కొనుగోళ్లలో జాప్యంతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అకాల వర్షాలతో రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్న మాటలకు.. వాస్తవ పరిస్థితికి పొంతన లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు. గన్నీసంచులను కూడా సరఫరా చేయలేని దీనావస్థలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. తడిసిన ధాన్యాన్ని పూర్తి మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తేమ, తరుగు పేరిట రైతులను దగా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మహేశ్వర్ రెడ్డి కోరారు.

# విద్యాప్రమాణాలు పెంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం లక్ష్యం




**ఇంద్రవెల్లి :** ప్రభుత్వ పాఠశాలల్లో ) విద్యా ప్రమాణాలను పెంచి బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా గురువారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వ సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట’ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది పదవ తరగతి ఫలితాల్లో ఇంద్రవెల్లి పాఠశాల విద్యార్థులు చూపిన ప్రతిభపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. మొత్తం 271 మంది విద్యార్థులకు గాను 270 మంది ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయమన్నారు. ఈ ఘనత సాధించిన ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు.ప్రస్తుతం ఉన్న 64 శాతం హాజరును ఈ విద్యా సంవత్సరం మొదటి వారం నుంచే కనీసం 75 శాతానికి పెంచాలని ఉపాధ్యాయులను, స్థానిక ప్రజాప్రతినిధులను కోరారు. ఎండలు, వర్షాలు వంటి కారణాలతో విద్యార్థులు బడికి దూరం కాకూడదని, ప్రతి రోజూ విద్యార్థులు బడికి వచ్చేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆంగ్ల భాషా ప్రావీణ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో జీవన్ రెడ్డి, సర్పంచ్ రాథోడ్ మోహన్ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముకాడే ఉత్తమ్, ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసే మహిళలూ జాగ్రత్త - ఆకర్షణీయమైన ఆఫర్లు చూసి ఆ లింక్‌లు క్లిక్ చేయకండి

**హైదరాబాద్ :**గతంలో దొంగలు ఇళ్లలోకి చొరబడి నగదు, నగలు దొంగిలించేవారు. ఈ కొనసాగుతున్నప్పటికీ, ఆధునిక యుగం ఒక కొత్త రకం నేరాన్ని తీసుకువ చ్చింది. అదే హై-టెక్ దొంగతనం. నేరగాళ్లు ఇప్పుడు సాంకేతికతను ఉపయోగించుకుని నిమిషాల వ్యవధిలో బాధితులను మోసగిస్తు న్నారు. కేవలం సెకన్ల వ్యవధిలో వారి ఆస్తులను దోచుకుంటున్నారు. ఆధునిక సాంకేతికత పుణ్యమా అని ప్రజలను మోసం చేయడం గతంలో కంటే చాలా సులభమైంది.మోసగాళ్లు బాధితుల బ్యాంకు ఖాతాలను ఖాళీ చేయడానికి ఆన్‌లైన్‌లో ట్రిక్?లు వాడుతున్నారు. ఈ ప్రమాదాల గురించి తగినంత అవగాహన లేకపోవడం వల్ల ముఖ్యంగా మహిళలు, పిల్లలు తరచుగా సైబర్ నేరాల బారిన పడుతున్నారు. ఇలాంటి నేరాలకు బాధితులైనప్పటికీ, కొందరు వ్యక్తులు ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడానికి సంకోచిస్తున్నారు. ఈ విషయంలో ప్రజలు అత్యంత జాగ్రత్త వహించాలని అధికారులు కోరుతున్నారు.కనురెప్పపాటులో మాయం : ఇటీవల నిజామాబాద్‌లో అవుట్‌సోర్స్ లెక్చరర్



ఆన్‌లైన్ షాపింగ్ లావాదేవీ ముసుగులో జరిగిన మోసంలో రూ.45,000 కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించి ఫోర్త్ టౌన్ స్టేషన్ పోలీసులు సైబర్ క్రైమ్ చట్టాల కింద కేసు నమోదు చేశారు. వేగంగా స్పందించి, నేరస్థుల బ్యాంకు ఖాతాలో రూ.30,000ను స్తంభింపజేశారు.మరో ఘటనలో తన తండ్రి మొబైల్ ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లు ఆడుతున్న బాలుడికి నేరస్థులు ఏపీకే ఫైళ్లను పంపారు. ఆ తర్వాత వారు బ్యాంకు ఖాతా నుంచి రూ.10,000ను కాజేశారు. మరుసటి రోజు ఈ దొంగతనం గురించి తెలుసుకున్న తండ్రి దిగ్భ్రాంతికి గురయ్యాడు.వేసవిలో పెరుగుదల : ప్రస్తుతం పాఠశాలలకు వేసవి సెలవులు ఉండటంతో పిల్లలు వివిధ రకాల ఆన్‌లైన్ గేమ్‌లు ఆడటానికి ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. అదేవిధంగా మహిళలు తమ ఆన్‌లైన్ షాపింగ్ అవసరాల కోసం అనేక రకాల మొబైల్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. సైబర్ నేరగాళ్లు ప్రధానంగా వీరినే లక్ష్యంగా చేసుకుని మోసం చేస్తున్నారని గణాంకాలు స్పష్టంగా సూచిస్తున్నాయి. నిజామాబాద్ జిల్లాలో నమోదైన సైబర్ మోసాల కేసుల్లో బాధితులుగా మహిళలే ఉన్నారు. మోసగాళ్లు బాధితులను ఆకర్షించడానికి ఆన్‌లైన్ షాపింగ్‌ను ఎరగా వాడుతున్నారు. వారు వ్యక్తులను మోసగించి, వారికి తెలియకుండా ఏపీకే ఫైళ్లను తెరిచేలా లేదా లింక్‌లపై క్లిక్ చేసేలా చేస్తున్నారు.ఇంట్లో ఉంటూ తరచూ ఫోన్ చూస్తున్న చిన్న పిల్లలను నియంత్రించాలి. వారి దృష్టి ఫోన్‌పైన కాకుండా బయట ఆడుకునే ఆటలపై ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. ఆన్‌లైన్ గేమ్‌లు ఆడే సమయంలో సైబర్ నేరగాళ్లు ఫోన్‌కు ఫైల్స్, లింక్‌లు పంపిస్తుంటారు. అప్పుడు తెలిసీతెలియక వాటిని తెరుస్తారు.

# కేరళ ముఖ్యమంత్రిగా సతీశన్ 11 రోజుల తర్వాత వీడిన సస్పెన్స్



**కేరళ :** కేరళ ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. 10 రోజులుగా సాగుతున్న మల్లగుల్లాలు, చర్చల అనంతరం కాంగ్రెస్ అధిష్ఠానం కేరళ ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ పేరును అధికారికంగా ప్రకటించింది. కేసీ వేణుగోపాల్, సతీశన్ మధ్య జరిగిన హోరాహోరీ పోటీలో చివరకు సతీశన్ వైపే అధిష్టానం మొగ్గుచూపింది. ఉద్ధండుల మధ్య జరిగిన పోటీలో, పినరయి విజయన్ సర్కార్‌పై పోరాడిన అనుభవం సతీశన్‌కు కలిసి వచ్చింది. దిల్లీలో ఖర్గే, రాహుల్ గాంధీ కసరత్తు, తిరువనంతపురంలో జరిగిన శాసనసభాపక్ష సమావేశం వెరసి కేరళ సీఎంగా సతీశన్ ఎంపిక జరిగింది. బుధవారం కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ భేటీ అయి తుది నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నిర్ణయాన్ని కేరళ ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపా దాంమున్షీ, పార్టీ కేంద్ర పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్, కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ప్రకటించారు. “2026 మే 7న తిరువనంతపురంలో జరిగిన కాంగ్రెస్ శాసనసభ పక్ష సమావేశంలో రాష్ట్రంలో సీఎల్పీకి కొత్త నాయకుడిని నియమించేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు పూర్తి అధికారం ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. దీనికి అనుగుణంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా అనేక ఇతర నాయకులతో సమావేశమైన ఏఐసీసీ పరిశీలకులతో కాంగ్రెస్ అధ్యక్షుడు, సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విస్తృత చర్చలు జరిపారు. ఈ చర్చలన్నింటి ఆధారంగా వీడీ సతీశన్‌ను సీఎల్పీ నాయకుడిగా నియమించాలని నిర్ణయించారు.” అని కేరళ ఇంఛార్జ్? దాస్‌మున్షీ అన్నారు. అయితే, ప్రమాణ స్వీకారం ఎప్పుడు జరుగుతుందని ప్రశ్నించగా, తాను కేరళ వెళ్లిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదు: కేసీ వేణుగోపాల్‌కేరళ సీఎంగా వీడీ సతీశన్ ఎంపికను స్వాగతిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదని వెల్లడించారు. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని స్పష్టం చేశారు. సతీశన్ నాయకత్వంలో కేరళ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తామని కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. “సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదు. నేను పూర్తిగా సంతృప్తిగా ఉన్నాను. అధిష్ఠానం నిర్ణయాన్ని శిరసావహిస్తాను. కాంగ్రెస్‌లో హైకమాండ్ నిర్ణయమే శిరోధార్యం. అన్నిరకాలుగా ఆలోచించే అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది” అని కేసీ వేణుగోపాల్ మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్‌ను ఎంపిక చేస్తూ అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు స్వాగతిస్తున్నారని కేరళ౹ాజజ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్ అన్నారు. ౼ా×జజ పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్, అలాగే రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపా దాస్‌మున్షీ సాయంత్రం 4 గంటలకల్లా తిరువనంతపురం చేరుకుంటారని తెలిపారు. ఆ తర్వాత సాయంత్రం అసెంబ్లీ ప్రాంగణంలో పార్టీ ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ శాసనసభ పక్ష సమావేశం జరుగుతుందని జోసెఫ్ వెల్లడించారు. ఖణఖీ కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులతో చర్చించిన అనంతరం గవర్నర్‌ను ఎప్పుడు కలవాలనే విషయంపై నిర్ణయం తీసుకుంటమని చెప్పారు. వరుసగా ఆరుసార్లు విజయం ఎర్నాకుళంకు చెందిన సతీశన్ 1964 మే 31న జన్మించారు. రాజకీయాల్లోకి రాకముందు పదేళ్లు కేరళ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. కేరళ స్టూడెంట్స్ యూనియన్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్‌లో కార్యకర్తగా పనిచేశారు. 1996లో జరిగిన తన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందారు. ఆ తర్వాత 2001 నుంచి పరావూర్ నియోజకవర్గంలో వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. ఇటీవలి కాలంలో ప్రతిపక్ష నేతగా పినరయి విజయన్ ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేశారు. పదేళ్ల కమ్యూనిస్టుల పాలనకు తెరదించుతూ, 140 స్థానాలకు గాను 102 స్థానాల్లో యూడీఎఫ్ విజయం సాధించడంలో ఆయన వ్యూహాలు కీలకంగా పనిచేశాయి.

# మూడో దశ ‘సర్’ అమలుకు ఈసీ గ్రీన్ సిగ్నల్.. 16 రాష్ట్రాలు, 3 యూటీల్లో.



**న్యూ ఢిల్లీ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఓటర్ల జాబితాల ‘ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)’ ప్రక్రియను మిగిలిన రాష్ట్రాల్లో అమలు చేసేందుకు భారత ఎన్నికల సంఘం(ఈసీ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూడో దశ కింద 16 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ ప్రక్రియను నిర్వహించనున్నట్టు ఈసీ గురువారం ప్రకటించింది. ఇందులో హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, లద్దాఖ్‌లకు మినహాయింపునిస్తున్నట్టు ఈసీ పేర్కొంది. వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఆయా ప్రాంతాలకు త్వరలోనే షెడ్యూల్ ప్రకటిస్తామని స్పష్టం చేసింది. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) పేరిట చేపట్టిన ప్రక్షాళన కార్యక్రమం.. 2025 జూన్-సెప్టెంబర్‌లో బిహార్‌లో తొలి దశ కింద నిర్వహించారు. రెండో దశ 2025 అక్టోబర్ 27న.. ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌తో పాటు మొత్తం 9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రారంభించింది ఈసీ. ఈ ప్రక్రియ ఫలితంగా మొత్తం ఓటర్ల సంఖ్య సుమారు 10.2 శాతం మేర తగ్గింది. దీంతో ఓటర్ల సంఖ్య 50.99 కోట్ల నుంచి 45.81 కోట్లకు పడిపోయింది. జనగణన ప్రక్రియలో భాగంగా కొనసాగుతున్న ఇళ్ల జాబితా తయారీకి ఉపయోగించే ఉమ్మడి క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని దృష్టిలో ఉంచుకుని మూడో దశ షెడ్యూల్‌ను ఖరారు చేసినట్లు ఈసీ తెలిపింది. ఈ దశలో 3.94 లక్షలకు పైగా బూత్ స్థాయి అధికారులు(బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి 36.73 కోట్ల మంది ఓటర్లను సర్వే చేస్తా రని పేర్కొంది. ’సర్’ మూడో దశ షెడ్యూల్‌ను ప్రకటించిన అనంతరం ప్రధాన ఎన్నికల కమి షనర్ జ్ఞానేశ్ కుమార్ మాట్లాడుతూ.. ‘ఓటర్లందరూ ప్రత్యేక సమగ్ర సవరణలో ఉత్సాహంగా పాల్గొనాలి.

# ఛార్‌ధామ్ యాత్రలో ఇప్పటి వరకు 38 మంది భక్తులు మృతి



**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌లో ఛార్‌ధామ్ యాత్ర మొదలై 26 రోజులు అవుతోంది. అయితే ఇప్పటికే ఆ యాత్రకు బయలుదేరిన భక్తుల్లో 38 మంది మృతిచెందినట్లు తెలిసింది. వివిధ రకాల ఆరోగ్య కారణాల దృష్ట్యా ఆ మరణాలు సంభవించాయని ఉత్తరాఖండ్ అధికారులు చెప్పారు. ఏప్రిల్ 19వ తేదీన ఛార్‌ధామ్ యాత్ర మొదలైంది. ఆ రోజున గంగోత్రి, యమునోత్రి ఆలయాలను ఓపెన్ చేశారు. ఆ తర్వాత ఏప్రిల్ 22, 23 తేదీల్లో కేదార్‌నాథ్, బద్రీనాథ్ టెంపుల్స్ తెరిచారు. కేవలం కేదార్‌నాథ్‌లోనే అత్యధికంగా 21 మంది ప్రాణాలు విడిచినట్లు స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ తన నివేదికలో పేర్కొన్నది. ఇక బద్రీనాథ్‌లో ఏడు మంది మరణించినట్లు తెలిసింది. గంగోత్రి, యమునోత్రిలో అయిదేసి మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. గుండెపోటు, ఆల్టిట్యూడ్ సిక్నెస్‌తో పాటు అనేక కారణాల వల్ల మృతిచెందారు. బుధవారం సాయంత్రం వరకు సుమారు 11.81 లక్షల మంది యాత్రికులు ఛార్‌ధామ్ ఆలయాలను సందర్శించారు. కేదార్‌నాథ్‌ను అత్యధికంగా 4.91 లక్షల మంది భక్తులు విజిట్ చేశారు. ఇక బద్రీనాథ్ ఆలయాన్ని 3.02 లక్షల మంది చేరుకున్నారు. యమునోత్రికి 1.94 లక్షల మంది, గంగోత్రికి 1.92 లక్షల మంది విజిటర్స్ వచ్చారు. ఛార్‌ధామ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్ల సంఖ్య 33.96 లక్షలు దాటింది. కేదార్‌నాథ్ కోసం సుమారు 11.68 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

# 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ మూడో దశ- మే 30 నుంచే అమలు




**న్యూ ఢిల్లీ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) మూడో దశకు సంబంధించి ఎన్నికల సంఘం (ఈసీ) కీలక ప్రకటన వెలువరించింది. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మే 30 నుంచి దశల వారీగా చేపట్టనున్నట్లు గురువారం తెలిపింది. దిల్లీ, ఒడిశా, మిజోరం, సిక్కిం, మణిపూర్, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, హరియాణా, చండీగఢ్, తెలంగాణ, పంజాబ్, కర్ణాటక, మేఘాలయ, మహారాష్ట్ర, ఝార్ఖండ్, నాగాలాండ్, త్రిపుర, దాద్రానగర్ హవేలి, డామన్ దయ్యూలో మూడో దశ ఎస్ఐఆర్ ప్రక్రి య జరగనుంది. అయితే, మంచు ప్రభావిత ప్రాంతాలైన హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాల్లో వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఎస్ఐఆర్? షెడ్యూల్?ను తర్వాత ప్రకటిస్తామని పేర్కొంది. మూడో దశలో దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాల పరిశీలనఎస్ఐఆర్ మూడో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు ()లు ఇంటింటికీ వెళ్లి దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలను పరిశీలి ంచనున్నారు. వీరికి రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల బూత్ లెవల్ ఏజెంట్లు (లు సహకరించనున్నారు. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ బూత్‌కు తప్పనిసరిగా లను నియమించాలని ఎన్నికల సంఘం కోరింది. ఆంధ్రప్రదేశ?లో ఎప్పుడంటే! మరోవైపు, మూడో దశ షెడ్యూల్‌ను రాష్ట్రాల వారీగా ఎన్నికల సంఘం ప్రకటించిం ది. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, హరి యాణా, చండీగఢ్ ప్రాంతాల్లో జూన్ 15 నుంచి జులై 14 వరకు బీఎల్?ఓలు ఇంటింటిటి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. అనంతరం జులై 21న ముసాయిదా జాబితా విడుదల చేస్తారు. ఆగస్టు 20 వరకు అభ్యంతరాలు స్వీకరించి, సెప్టెంబర్ 22న తుది జాబితా విడుదల చేయనున్నారు. తెలంగాణ విషయానికొస్తే! ఇక, తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాల్లో జూన్ 25 నుంచి జులై 24 వరకు దీూలు ఇంటింటికీ వెళ్లనున్నారు. జులై 31న ముసాయిదా జాబితా విడుదల చేసి, అక్టోబర్ 1న తుది జాబితా ప్రకటించనున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, దిల్లీ, ఝార్ఖండ్, మేఘాలయ రాష్ట్రాల్లో జూన్ 30 నుంచి జులై 29 వరకు పరిశీలన కొనసాగుతుంది. అక్టోబర్ 7న తుది ఓటరు జాబితా విడుదల కానుంది. అలాగే, నాగాలాండ్‌లో ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 14 వరకు పరిశీలన ఉండగా, నవంబర్ 22న తుది జాబితా విడుదల చేస్తారు. త్రిపురలో సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 14 వరకు ఇంటింటి పరిశీలన జరగనుంది. డిసెంబర్ 23న తుది జాబితా విడుదల చేయనున్నారు. ఒడిశా, మిజోరం, సిక్కిం, మణిపూర్ రాష్ట్రాల్లో జూన్ 28 వరకు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. జులై 5న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, ఆగస్టు 4 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. అనంతరం తుది జాబితా సెప్టెంబర్ 6న విడుదల కానుంది. అదేవిధంగా, దాద్రా నగర్ హవేలీ, దామన్ అండ్ డయ్యూ కేంద్ర పాలిత ప్రాంతాల్లో జూన్ 4 నుంచి జూలై 3 వరకు బీఎల్?ఓలు ఇంటింటిటిక వెళ్లి పరిశీలించున్నారు. అనంతరం ఓటర్ల తుది జాబితాను సెప్టెంబర్ 11న ప్రకటించనున్నారు. ఉత్తరాఖండ్‌లో జూన్ 8 నుంచి జులై 7 వరకు దీూల పరిశీలన జరిగి, సెప్టెంబర్ 15న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నారు. ఆ రాష్ట్రాల్లో బంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, ఉత్తర్?ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, గోవా, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్‌లలో ౼ా×= ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. ఇప్పటివరకు జరిగిన తొలి రెండు దశల్లో 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాదాపు 59 కోట్లకు పైగా ఓటర్ల వివరాలను సేకరించినట్లు ఈసీ పేర్కొంది. ఆ దశల్లో 6.3 లక్షల బీఎల్ఓలు, 9.2 లక్షల బీఎల్?ఏలు పాల్గొన్నట్లు వెల్లడించింది.

# సంక్షోభాల నివారణలో బ్రిక్స్ నిర్మాణాత్మక పాత్ర



**దిల్లీ:** దిల్లీలోని భారత్ మండపంలో గురువారం ప్రార ంభమైన 2026 బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సదస్సులో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్వాగతోపన్యాసం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. సైనిక ఘర్షణలు, ఆర్థిక అనిశ్చితులు, వాణిజ్య అవరోధాలు, సాంకేతికత సవాళ్లు, వాతావరణ మార్పులు ప్రపంచ స్వరూపాన్ని మార్చేస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ సమావేశానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ సంక్షోభాల నివారణలో బ్రిక్స్ కూటమి నిర్మాణాత్మకంగా, స్థిరత్వాన్ని అందించే పాత్రను పోషిస్తుందనే ఆశాభావాన్ని జైశంకర్ వ్యక్తం చేశారు. ప్రపంచ, ప్రాంతీయ పరిణామాలపై సమీక్షించుకోవడానికి, ఈ సంక్లిష్ట పరిస్థితుల్లోనూ పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకునే ఆచరణాత్మక మార్గాలను వెతుక్కోవడానికి ఈ సదస్సులో జరిగే చర్చలు అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. కొత్త సవాళ్లతో అనేక దేశాల ఆందోళనప్రస్తుత అంతర్జాతీయ సంక్షోభాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు సవాళ్లతో పాటు అంచనాలనూ సృష్టిస్తున్నాయని జైశంకర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంధన భద్రత, ఆహార భద్రత, ఎరువుల లభ్యత, ఆరోగ్య వ్యవస్థలు, ఆర్థిక సహాయం పొందడం వంటి విభాగాల్లో ఏర్పడిన కొత్త సవాళ్లతో అనేక దేశాలు ఆందోళనకు గురవుతున్నాయని ఆయన చెప్పారు. బ్రిక్స్ కూటమి దేశాల ఆర్థిక వృద్ధి కొనసాగాలంటే సప్లై చైన్లలో స్థిరత్వం, మార్కెట్ల వైవిధ్యీకరణ అనే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రపంచ రాజకీయ అస్థిరతలు, వాణిజ్య అంతరాయాలతో ఎదుర్కొనేందుకు ఆచరణాత్మక మార్గాలను బ్రిక్స్ దేశాలు కనుగొనాలని భారత విదేశాంగ మంత్రి కోరారు. ‘శాంతి చర్చలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి’“ఇప్పుడు సైనిక సంఘర్షణలకు పాల్పడుతున్న దేశాలు, శాంతి చర్చలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో శాంతి, భద్రతల పరిరక్షణ జరగాలి. ఇక ఇదే సమయంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై బ్రిక్స్ దేశాలు అన్నింటికీ అమితమైన ఆసక్తి ఉంది. ఉగ్రవాదంపై బ్రిక్స్ కూటమి ఉమ్మడి పోరు జరపాలి. వాతావరణ మార్పులు యావత్ ప్రపంచ దేశాలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. వాతావరణ మార్పులపై బ్రిక్స్ దేశాల చర్చలు సమానత్వం, విభిన్నమైన బాధ్యతలను కలిగిన ఉమ్మడి సూత్రాలను సమర్థించే దిశగా జరగాలి. ఈ విభాగంలో సుస్థిర అభివృద్ధి భావనను మనమంతా ముందుకు తీసుకెళ్లాలి” అని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. బ్రిక్స్ పురోగతికి సంస్థాగత సంస్కరణలు అత్యవసరం“బ్రిక్స్ కూటమిని సంస్థాగతంగా అభివృద్ధి చేసే అంశంపై ఇప్పుడు చర్చలు ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఈ కూటమి పురోగతికి సంస్థాగతమైన సంస్కరణ లు అత్యవసరం. అధ్యక్ష హోదాలో దీనిపై భాగస్వామ్య దేశాలతో భారత్ నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. కొత్త సభ్య దేశాల అభిప్రాయాలనూ సేకరిస్తోంది. ఈ కూటమిని మరింత సమ్మిళితంగా, సహకార భావనతో కూడినదిగా మార్చడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుత బ్రిక్స్ యంత్రాంగాలను సమీక్షించి, అప్‌డేట్ చేస్తోంది. బ్రిక్స్ కూటమి సాఫీగా ముందుకు సాగాలంటే సభ్యదేశాలు వివిధ ముఖ్యమైన అంశాలపై ఏకాభిప్రాయాన్ని వచ్చి, వాటికి కట్టుబడి ఉండటం అత్యవసరం” అని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. ‘టెర్రరిజంపై అస్సలు కనికరం చూపవద్దు’మరోవైపు, ఉగ్రవాదంపై కూడా జైశంకర్? తీవ్రంగా స్పందించారు. టెర్రరిజంపై అస్సలు కనికరం చూపవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఉగ్రవాద నివారణకై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లాంటి అంతర్జాతీయ సంస్థల్లో త్వరగా మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ శాంతి, స్థిరత్వానికి ఉగ్రవాదమే పెద్ద ముప్పు అని ఆయన పేర్కొన్నారు. “ఉగ్రవాదం ఒక నిరంతర ముప్పుగా మిగిలి ఉంది. అది ఏ రూపంలో ఉన్నా దాన్ని అస్సలు సమర్థించలేం” అని ఆయన చెప్పారు.

# భారత వాణిజ్య నౌకపై ఒమన్ తీరంలో దాడిని ఖండించిన కేంద్రం



**దిల్లీ:** ఒమన్ తీరంలో భారత వాణిజ్య నౌకపై బుధవారం దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడిని తాజాగా కేంద్ర ప్రభుత్వం ఖండించింది. ఈ దాడిని ఖండిస్తూ కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ దాడి ఎంతమాత్రం అంగీకరించద గినది కాదని వ్యాఖ్యానించింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై దాడిని ఖండిస్తున్నామని తెలిపింది. ఈ మేరకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి రణధీర్ జైశ్వాల్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. వాణిజ్య నౌకలపై దాడి చేస్తూ, సాధారణ ప్రజల్ని ప్రమాదంలోకి నెట్టడాన్ని భారత్ ఖండిస్తోందన్నారు. వాణిజ్య స్వేచ్ఛకు, నావిగేషన్‌కు ఆటంకం కలిగించే చర్యలను నివారించాలని సూచించారు. ఈ ఘటనలో నౌకలోని భారత సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నట్లు రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు. భారత నౌకపై దాడి తర్వాత వెంటనే స్పందించి, భద్రత కల్పించిన ఒమన్ అధికారులకు ప్రభుత్వం ధన్యవాదాలు తెలిపింది. అయితే, ఈ దాడికి పాల్పడింది ఎవరూ అనే విషయాన్ని భారత్ మాత్రం వెల్లడించలేదు. అంతకుముందు ఇదే అంశంపై యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ (యూకేఎంటీఓ) సంస్థ స్పందించింది. సముద్ర తీరంలో ఒక దాడి జరిగినట్లు వెల్లడించింది. ఒక నౌకను స్వాధీనం చేసుకున్నట్లు కూడా తెలిపింది. గల్ఫ్, ఒమన్ తీరంలో ఇటీవల తరచూ దాడులు జరుగుతుండటంపై ఆందోళన వ్యక్తమవుతోంది. పలు నౌకలపై దాడి చేస్తుండటంతోపాటు, చమురు క్షేత్రాలపైనా దాడులు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో నౌకల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.

# బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు.. పలువురు కార్మికులు మృతి



**భోపాల్, మే 14:** మధ్యప్రదేశ్ దేవాస్ జిల్లాలో ఘోర విషాదం జరిగింది. జిల్లాలో టోంక్ కాలాన్ ప్రాంతంలో బాణాసంచా తయారీ కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. గురువారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటనలో ఎనిమిది మంది కార్మికులు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై సమాచారం అందగానే జిల్లా ఉన్నతాధికారులతోపాటు పోలీసులు బాణాంసంచా తయారీ కర్మాగారం వద్దకు చేరుకున్నారు. స్థానికుల సహాయంలో క్షతగాత్రులను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భారీ శబ్దంతో ఈ పేలుడు సంభవించిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ పేలుడు దాటికి పరిసర ప్రాంతాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.

# దిల్లీ బ్లాస్ట్ కేసు- 7,500 పేజీలతో ఛార్జిషీట్- 10మంది నిందితులపై ఆరోపణలు




: దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన నిందితుడు(మృతి) సహా 10 మందికి అల్‌ఖైదాతో సంబంధాలు ఉన్నట్లు ఎన్ఐఏ తేల్చింది. ఈ ఘటనలో జిహాదీ కుట్రకోణం ఉన్నట్లు తెలిపింది. అందుకు సంబంధించి ఫోరెన్సిక్, సాంకేతిక ఆధారాలు లభ్యమైనట్లు పేర్కొంది. ఈ మేరకు పటియాలా హౌజ్‌లోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో 7,500 పేజీల ఛార్జిషీటు సమర్పించింది. ఆరు రాష్ట్రాల్లో విస్తృత దర్యాప్తు జమ్ముకశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదే శ్, మహారాష్ట్ర, గుజరాత్, దిల్లీ ప్రాంతాల్లో విస్తృతంగా దర్యాప్తు నిర్వహించినట్లు ఎన్ఐఏ తెలిపింది. 588మంది వాంగ్మూలాలు నమోదు చేసింది. 395కుపైగా పత్రాలు, 200కుపైగా సాక్ష్యాలు సేకరించినట్లు ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఈ హై-ఇంటెన్సిటీ వాహన ఆధారిత ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్ (వీబీఐఈడీ) పేలుడుతో భారీ ఆస్తి నష్టం సంభవించినట్లు వెల్లడించింది. ప్రధాన నిందితుడు ఉమర్ ఉన్ నబీ (మృతి) సహా మొత్తం 10 మంది అల్-ఖైదా ఇన్ ఇండియన్ సబ్‌కాంటినెంట్ (ఏక్యూఐఎస్) అనుబంధ సంస్థ అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్ (ఏజీయూహెచ్)తో సంబంధాలు కలిగి ఉన్నారు. ఏక్యూఐఎస్ మరియు దాని అనుబంధ సంస్థలను కేంద్ర హోంశాఖ 2018 జూన్‌లో ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించినట్లు ఎన్ఐఏ గుర్తుచేసింది. ఈ కేసులో యూఏ(పీ)ఏ చట్టం-1967, భారతీయ న్యాయ సంహిత-2023, ఎక్స్‌ప్లోసివ్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్-1908, ఆర్మ్స్ యాక్ట్-1959, ప్రజా ఆస్తుల నష్టం నివారణ చట్టం-194 కింద కేసులు నమోదు చేసినట్లు ఎన్ఐఏ తెలిపింది. ఆపరేషన్ హెవెన్లీ హింద్ కుట్‌సాంకేతిక, ఫోరెన్సిక్ దర్యాప్తు ద్వారా భారీ జిహాదీ కుట్రను ఛేదించినట్లు ఎన్ఐఏ పేర్కొంది. కొందరు వైద్య వృత్తిలో ఉన్న నిందితులు కూడా ఏక్యూఐఎస్/ఏజీయూహెచ్ సిద్ధాంతాలకు ప్రభావితమై ఈ దాడికి పాల్పడ్డారని తెలిపింది. 2022లో శ్రీనగర్‌లో జరిగిన రహస్య సమావేశంలో తుర్కియే మార్గంగా ఆఫ్ఘానిస్థాన్‌కు వెళ్లే ప్రయత్నం విఫలమైన తర్వాత నిందితులు ఏజీయూహెచ్ ఇంటిరిమ్ పేరిట సంస్థను పునర్వ్యవస్థీకరించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ సంస్థ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఏర్పడిన భారత ప్రభుత్వాన్ని కూల్చివేసి షరియా పాలనను అమలు చేయాలనే లక్ష్యంతో ఆపరేషన్ హెవెన్లీ హింద్ ప్రారంభించినట్లు ఎన్ఐఏ వెల్లడించింది.

శుక్రవారం,
మే. 15, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# సాయిబాబాను ఎందుకు పూజించాలి? సచ్చరిత్రలో చెప్పిన ఆధ్యాత్మిక రహస్యం ఇదే!




దైవం మానుష రూపంలో వెలసిన అవతారమే సద్గురు సాయినాథుడు. ఎందరో అవతార పురుషులు ఈ భూమిపై అవతరించి జ్ఞానబోధ చేసి తమ మహిమల ద్వారా భగవంతుని దర్శింపజేసి తరించారు. అలాంటి అవతార పురుషుల్లో శిర్డీ సాయినాథుడు కూడా ఒకరు. గురు దత్తాత్రేయ స్వామి అవతారంగా ఈ భూమిపై అవతరించిన శిర్డీ సాయినాథుని మహిమలు అన్నీ ఇన్నీ కావు. గురువారం సాయిబాబాను పూజించడానికి పవిత్రమైన రోజని సాయి సచ్చరిత్రలో వివరించి ఉంది.

**ఆధ్యాత్మిక గురువు**

శిర్డీలో వెలసిన సాయినాథుడు మానవాళికి దిశానిర్దేశం చేసిన ఆధ్యాత్మిక గురువుగా పూజలందుకున్నాడు. అన్ని మతాలు ఒకటేనని, ప్రతి మతం కొలిచే దైవం రూపం వేరైనా పరమాత్మ ఒక్కడేనని ప్రబోధించాడు. శిర్డీ సాయి బోధించి, ప్రచారం చేసిన సిద్ధాంతాలు, ఆశయాలు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా అనేక సాయిబాబా ఆలయాల స్థాపనకు దారితీశాయి. విశేషమేమిటంటే సాయినాథుని భక్తులలో అన్ని మతాల వాళ్లు ఉంటారు. 'సబ్ కా మాలిక్ ఏ హై' అనే నినాదంతో అందరికీ ఆరాధ్య దైవంగా మారిన శిర్డీ సాయిబాబాను పూజించడానికి గురువారమే ఎందుకు సాయిబ ాబాకు, గురువారంకు మధ్య ఉన్న సంబంధం ఏంటి? అనే విషయాలు తెలుసుకుందాం.

**గురువుల 'వరం' – గురువారం**

దేవగురువు బృహస్పతి వరాలను కురిపించే వారం గురువారం. సాయిబాబాను ప్రతిరోజూ పూజించగలిగినప్పటికీ, ఆయనను పూజించడానికి గురువారం అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తారు. దీని వెనుక ఉన్న కారణమేంటో చూద్దాం. హిందూ పురాణాల ప్రకారం దేవగురువు బృహస్పతికి గురువారం ప్రీతికరమైన రోజు. నిజానికి గురువారం జ్ఞానం, శ్రేయస్సు, సానుకూల శక్తితో ముడిపడి ఉంటుంది. సాయిబాబా ప్రజలకు ప్రేమ, కరుణ, సేవ అనే సందేశాన్ని వ్యాప్తి చేసినందున, ఆయనను కూడా ఆధ్యాత్మిక గురువుగా పరిగణిస్తారు. అందువల్లనే గురువారం సాయినాథుని పూజించడానికి ఉత్తమమైన రోజుగా భావిస్తారు.

**శిర్డీలో గురువారం మరీ ప్రత్యేకం!**

శిర్డీలో ప్రతి గురువారం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయి. సాయిబాబా పల్లకి ఉత్సవం కూడా గురువారం రోజు మాత్రమే జరుగుతుంది. ప్రతి గురువారం వేలాది మంది భక్తులు పాల్గొనే ఈ పల్లకీ ఉత్సవం ద్వారకామాయి వద్ద ప్రారంభమై సాయి సమాధి ఆలయం వద్ద ముగుస్తుంది. సాయిబాబా భక్తులు భజనలు, భక్తి గీతాలు ఆలపిస్తుండగా, పూలతో అలంకరించిన పల్లకీలో సాయిబాబా విగ్రహాన్ని మోసుకెళ్లే ఈ మహత్తర ఊరేగింపుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఈ పల్లకీ యాత్ర సాయిబాబా పట్ల ఉన్న భక్తికి, ప్రేమకు ప్రతీకగా నిలుస్తుంది.

గురువారం సాయిబాబాను ఎలా పూజించాలి? ప్రతి గురువారం సాయినాథుని పూజించడం వలన చేపట్టిన పనుల్లో సానుకూలత పెరుగుతుందని విశ్వాసం. గురువారం రోజు సాయిబాబాను పూజించే వారు ఉపవాసం చేయాల్సిన అవసరం లేదు. అసలు సాయిబాబా తన భక్తులు ఉపవాసం చేయవద్దని అనేక సందర్భాలలో చెప్పినట్లుగా సాయి సచ్చరిత్రలో వివరించి ఉంది. అయితే సాయిబాబా పూజ పూర్తయ్యే వరు ఏమి తినకుండా ఉంటే చాలు.

**సాయిబాబా పూజా విధానం**

గురువారం రోజు ఉదయాన్నే తలారా స్నానం చేసి పూజామందిరాన్ని శుభ్రం చేసుకోవాలి. గురువారం గురు గ్రహ అనుకూలత కలిగించే పసుపు రంగు కానీ, లేత రంగు దుస్తులు ధరించడం మంచిది. ఇంట్లోనే పూజ చేసుకునే వారు సాయిబాబా విగ్రహం లేదా చిత్రపటం ముందు దీపం వెలిగించాలి. సాయిబాబాకు పసుపు రంగు పువ్వులను సమర్పించాలి. సాయి అష్టోత్తరాన్ని భక్తిశ్రద్ధలతో పఠించాలి. సాయి సచ్చరిత్రలో ఏదైనా ఒక అధ్యాయం చదువుకుంటే మంచిది. చివరలో సాయి చాలీసా పఠించాలి. అనంతరం బాబా వారికి సాత్వికమైన ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించాలి. పళ్లు, కొబ్బరికాయ, కలకండ, అటుకులు, బూందీ లడ్డులు, నిమ్మకాయ పులిహోర వంటి నైవేద్యాలు సాయికి ప్రీతికరం.

**సాయి హారతులు**

అనంతరం కర్పూర నీరాజనం ఇస్తూ సాయి హారతులు పాడుకోవాలి. పూజ పూర్తయ్యాక సాయికి నైవేద్యం పెట్టిన ప్రసాదాలు నలుగురికి పంచి పెట్టాలి. అనంతరం ఉపవాసాన్ని విరమించవచ్చు. ఈ విధంగా ఒక నియమం ప్రకారం 5,ర్డీలో ప్రతి గురువారం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయి. సాయిబాబా పల్లకి ఉత్సవం కూడా గురువారం రోజు మాత్రమే జరుగుతుంది. ప్రతి గురువారం వేలాది మంది భక్తులు పాల్గొనే ఈ పల్లకీ ఉత్సవం ద్వారకామాయి వద్ద ప్రారంభమై సాయి సమాధి ఆలయం వద్ద ముగుస్తుంది. సాయిబాబా భక్తులు భజనలు, భక్తి గీతాలు ఆలపిస్తుండగా, పూలతో అలంకరించిన పల్లకీలో సాయిబాబా విగ్రహాన్ని మోసుకెళ్లే ఈ మహత్తర ఊరేగింపుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఈ పల్లకీ యాత్ర సాయిబాబా పట్ల ఉన్న భక్తికి, ప్రేమకు ప్రతీకగా నిలుస్తుంది.గురువారం సాయిబాబాను ఎలా పూజించాలి?ప్రతి గురువారం సాయినాథుని పూజించడం వలన చేపట్టిన పనుల్లో సానుకూలత పెరుగుతుందని విశ్వాసం. గురువారం రోజు సాయిబాబాను పూజించే వారు ఉపవాసం చేయాల్సిన అవసరం లేదు. అసలు సాయిబాబా 9, 11 గురువారాలు సాయిబాబాను పూజిస్తే క్లిష్టమైన కార్యాలు కూడా సులభంగా నెరవేరుతాయని విశ్వాసం.

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# మంగళవారం వచ్చిన సంకష్ట చవితి మహాశుభం- ఈ విధంగా వ్రతం చేస్తే కోరికలు నెరవేరుతాయ్!



కలియుగంలోనే శ్రీనివాసుడి అవతారమెందుకు? మూడు ప్రధాన కారణాలు ఇవేనా?కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు సాక్షాత్తు వైకుంఠవాసుడైన శ్రీమన్నారాయణుడే అని పురాణాలు చెబుతున్నాయి. శ్రీ మహావిష్ణువు దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఒక్కో యుగంలో ఒక్కో అవతారాన్ని స్వీకరిస్తాడు. కలియుగంలో శ్రీ మహావిష్ణువు శ్రీనివాసునిగా ఇలపై వెలియడానికి కొన్ని దైవ సంబంధిత కారణాలున్నాయని పురాణాలు చెబుతున్నాయి. ఆ కారణాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.

**మొదటి కారణం**

నిరంతరం నారాయణ స్మరణతో తరించే నారద మహర్షి ఒకనాడు వైకుంఠానికి వెళ్లి శ్రీ మహావిష్ణువుకి నమస్కరించి "ప్రభూ! కలియుగంలో మానవుల ఆయుర్దాయం చాలా స్వల్పం. అయినా కూడా వారు ప్రాపంచిక విషయాలపై మక్కువతో భగవంతుని నామ స్మరణను విస్మరిస్తున్నారు. వారిని ఉద్ధరించే తరుణోపాయమే లేదా?" అని ప్రశ్నించాడంట! అప్పుడు నారాయణుడు నారదునితో "ఓ మునీంద్రా! కలియుగంలో నేను శేషాచలం శ్రీనివాసునిగా అవతరించబోతున్నాను.

మానవులు నా కొండకు ఒక్కసారి వచ్చి నన్ను దర్శించి నాకు తల నీలాలు సమర్పిస్తే చాలు వారి పాపాలన్నీ పటాపంచలవుతాయి. అంతేకాదు నా సన్నిధిలో ఒక్క ఆర్జిత సేవ చేసినా అశ్వమేథ యాగం చేసినంత పుణ్యం వారికి కలిగేలా అనుగ్రహిస్తాను. పాపభారం అధికంగా ఉండే కలియుగంలో నా భక్తుల కోసం నేను శ్రీనివాసునిగా అవతరించి వారిని ఉద్ధరిస్తాను" అని శ్రీనివాసుడు నారద మహర్షికి తెలిపాడు. అన్నట్లుగానే శ్రీనివాసునిగా అవతరించి భక్తుల పాపాలు పోగొడుతున్నాడు. నారాయణుడు శ్రీనివాసునిగా వెలియడానికి ఇది మొదటి, ముఖ్యమైన కారణం.

**రెండవ కారణం**

ద్వాపర యుగంలో శ్రీమహావిష్ణువు ధరించిన అవతారం శ్రీకృష్ణావతారం. నిజానికి కన్నయ్యను కన్నది దేవకీదేవి అయినా పెంచింది మాత్రం యశోదమ్మ! భగవంతుడైన చిన్ని కృష్ణుని పెంచే అదృష్టం యశోదమ్మకు కలిగింది. ఈ లోకంలో యశోదమ్మ వంటి అదృష్టవంతురాలు వేరొకరు లేరు. యశోదమ్మ కోరకుండానే శ్రీ కృష్ణ పరమాత్మ ఆమెకు రెండు మూడు సార్లు విశ్వరూప దర్శనభాగ్యం కలిగించాడు. చిన్ని కృష్ణుడి బాల్య క్రీడలతో మురిసిపోయిన యశోదమ్మకు శ్రీకృష్ణుని కళ్యాణాన్ని చూడాలన్న కోరిక మాత్రం తీరలేదు. ఆ విషయమై యశోదమ్మ చింతిస్తుండగా శ్రీకృష్ణుడు తన తల్లి యశోదతో తాను కలియుగంలో వేంకటేశ్వరునిగా అవతరిస్తానని, ఆ సమయంలో యశోద వకుళమాతగా తన కళ్యాణాన్ని జరిపించే భాగ్యాన్ని పొందవచ్చునని కృష్ణుడు వాగ్ధానం చేసాడంట! వైకుంఠవాసుడైన శ్రీ మహా విష్ణువు శ్రీనివాసునిగా అవతరించడానికి ఇది రెండవ కారణం.

**మూడవ కారణం**

శ్రీ వాల్మీకి రామాయణం ప్రకారం త్రేతా యుగానికి ముందే శ్రీ మహాలక్ష్మి వేదవతిగా ఉద్భవించింది. సీతమ్మ దొరికినట్లుగానే, ఈమె కూడా దర్భల మీద దొరికింది. వేదవతికి యుక్త వయసు రాగానే ఆమె తండ్రి వివాహం చేద్దామని సంకల్పించారు. అప్పుడు వేదవతి తాను కలియుగ శ్రీనివాసుని తప్ప వేరొకరిని వివాహమాడనని చెప్పిందట! అత్యంత దుర్లభమైన తన అభీష్టాన్ని సిద్ధింపజేసుకోవడానికి వేదవతి హిమాలయాలకు వెళ్లి తపస్సు చేయసాగింది.

**రావణాసురునికి వేదవతి శాపం**

తపస్సు చేసుకుంటున్న వేదవతిని కామించిన రావణాసురుడు ఆమెను ఎత్తుకు పోవడానికి ప్రయత్నిస్తే అప్పుడు వేదవతి 'ఒక స్త్రీ కారణంగానే నీవు అంతమవుతావని శపించి అగ్నిలో దూకి ఆత్మార్పణ చేసుకుంటుంది. ఆ సమయంలో అగ్నిహోత్రుడు ఆమెను కాపాడి, కూతురిగా స్వీకరించాడు. కొన్ని రోజుల తర్వాత రావణుడు సీతమ్మని ఎత్తుకు పోతుండగా అగ్నిహోత్రుడు ఎదురై 'నీ రథంలో ఉన్నది నిజం సీత కాదు అసలు సీత నా వద్ద ఉందని' చెబుతాడు. అప్పుడు రావణాసురుడు సంతోషించి నిజం సీతను అగ్నిదేవునికి అప్పగించి వేదవతిని తనతో లంకకు తీసుకెళ్తాడు.

**పద్మావతిగా శ్రీనివాసుని చేరిన వేదవతి**


రామరావణ యుద్ధం ముగిసిన తర్వాత అగ్నిదేవుడు నిజం సీతను శ్రీరామునికి అప్పగిస్తాడు. అప్పుడు అగ్నిదేవుడు రామునితో 'నీవు లంకలో రావణాసురుని చెర నుంచి కాపాడిన వేదవతిని కూడా భార్యగా స్వీకరించమని' అడుగుతాడు. అప్పుడు శ్రీరాముడు ఈ యుగంలో నేను ఏకపత్నీ వ్రతుడను. కలియుగంలో నేను వేంకటేశ్వర స్వామిగా భువిపై అవతరించినప్పుడు పద్మావతిగా ఆకాశ రాజుకు లభించిన వేదవతిని పెండ్లాడుతాను" అని మాట ఇస్తాడు. అగ్ని సాక్షిగా అగ్నిదేవునికి ఇచ్చిన మాట ప్రకారం శ్రీ మహా విష్ణువు శ్రీనివాసునిగా అవతరించాడు. ఇలా నిజం సీతను శ్రీరామునికి అప్పగిస్తాడు. అప్పుడు అగ్నిదేవుడు రామునితో 'నీవు లంకలో రావణాసురుని చెర నుంచి కాపాడిన వేదవతిని కూడా భార్యగా స్వీకరించమని' అడుగుతాడు. అప్పుడు శ్రీరాముడు ఈ యుగంలో నేను ఏకపత్నీ వ్రతుడను. కలియుగశ్రీరామునికి అప్పగిస్తాడు. అప్పుడు అగ్నిదేవుడు ంలో నేను వేంకటేశ్వర స్వామిగా భువిపై అవతరించినప్పుడు పద్మావతిగా ఆకాశ రాజుకు లభించిన వేదవతిని పెండ్లాడుతాను"ఈ మూడు కారణాల వలన వైకుంఠనాథుడు శ్రీనివాసునిగా భువిపై అవతరించి భక్తులను అనుగ్రహిస్తున్నాడు.

**ఓం నమో వేంకటేశాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# అపరాధ భావం'తో బాధపడుతున్నారా? – అతిగా ఆలోచించొద్దంటున్న నిపుణులు!

కొన్నిసార్లు కారణం ఉన్నా, లేకపోయినా మన కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్?పై కోప్పడుతుంటాం. వారిని మాటలతో, చేతలతో బాధపెట్టిన పరిస్థితులూ ఉంటాయి. అయితే, ఆ టైంలో 'నేను చేసేది సరైందే' అనిపించినా, కొంత సమయం గడిచిన తర్వాత 'నేను అలా ప్రవర్తించకుండా ఉండాల్సింది' అని పదేపదే అనుకుంటుంటాం. తప్పు చేశామనే అపరాధ భావం మనల్ని పట్టి పీడిస్తుంటుంది. పోనీ వారి దగ్గరకు వెళ్లి సారీ అడుగుదామంటే మనసొప్పదు. ఇలా బాధపడటం వల్ల మన మనసూ కుదుటపడదట. అందుకే, ఈ అపరాధ భావన నుంచి బయటపడి తిరిగి మామూలుగా మారడానికి నిపుణులు కొన్ని సలహాలు సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!పొరపాటు జరగకుం డా : చాలామంది ఏదైనా పొరపాటు చేసినప్పు డో లేదా వివిధ కారణాల వల్ల ఇతరులపై కోపం ప్రదర్శించినప్పుడో తప్పు చేశామనే భావనతో ఉంటారు. అయితే, ఇలా బాధపడే ముందు, అసలు మనం చేసింది తప్పా? ఒప్పా? అని ప్రశాంతంగా ఆలోచించుకోమంటున్నారు నిపుణులు. కొన్నిసార్లు మనపై మనం నియంత్రణ కోల్పోతూ ఉంటామట. మరి కొన్ని సందర్భాల్లో మనకు తెలియకుండానే పొరపాటు జరగవచ్చు. కాబట్టి, జరిగిన సంఘటనను ఓ సారి గుర్తు చేసుకోవాలి. దీనివల్ల పొరపాటు ఎక్కడ చేశామో అర్థం అవుతుంది. మళ్లీ అలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్త తీసుకోవచ్చు. తద్వారా మనలో ఉన్న అపరాధ భావన తొలగిపోతుంది. రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే – ముఖం



అందంగా మెరిసిపోతుందట!
పదేపదే తలచుకోవద్దు : ఏదైనా పొరపాటు జరిగినప్పుడు చాలామంది దాన్ని పదేపదే తలుచుకుంటూ బాధపడుతుంటారు. కొన్ని సార్లైతే జరిగింది చిన్న సంఘటనే అయినా, దాని వల్ల పెద్దగా నష్టమేమీ జరగకపోయినా, చేసిన తప్పునే మళ్లీమళ్లీ తలచుకుంటూ బాధపడిపోతుంటారు. అయితే, చిన్న విషయాలకు కూడా ఇలా అతిగా ఆలోచించడం వల్ల మనసు తప్పు చేశామనే భావనతో నిండిపోయి, మానసిక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, ఈ విషయంలో జాగ్రత్త పడడం మంచిదని చెబుతున్నారు.క్షమాపణ కోరండి : కొన్నిసార్లు అకారణంగా ఎవరినైనా నిందించినా వారి కంటే మనమే ఎక్కువగా బాధపడుతూ ఉంటాం. కానీ, వారి ముందు ఆ భావాలను బయపెట్టలేం. అందుకే, వారి ముందుకు వెళ్లడానికి కూడా ధైర్యం చేయలేం. మరి కొంతమందైతే కేవలం వారితోనే కాకుండా వారికి సంబంధించిన వారితోనూ స్నేహపూర్వకంగా ఉండలేరు. దీంతో అనవసరంగా దూషించామనే భావన ఇంకా ఎక్కువైపోతుంది. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు వెంటనే ఆ భారాన్ని దించేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. దీనికోసం మీరు ఎవరిని దూషించారో వారి దగ్గరకు వెళ్లి సారీ అడగండి. అసలు ఎలాంటి పరిస్థితుల్లో అలా చేయాల్సి వచ్చిందో వారికి వివరించండి. అలాగే, జరిగిన సంఘటనను మళ్లీ చేయనని వారికి హామీ ఇవ్వండి. అప్పుడు పెద్ద మనసుతో వారే మిమ్మల్ని మన్నించేస్తారని నిపుణులు చెబుతున్నారు. మీ మనసు కూడా తేలికపడుతుందని వివరిస్తున్నారు.

# మారుతి ఈకో స్టార్ ఎడిషన్ ప్యాకేజీ లాంఛ్: రూ.20 వేలకే 18 యాక్ససరీలు




స్వదేశీ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి, తన 'మారుతి సుజుకి ఈకో' (జువఎశీ) శ్రేణిని సరికొత్త 'స్టార్ ఎడిషన్' ప్యాకేజీతో అప్‌డేట్ చేసింది. వాహనంలో ఎటువంటి యాంత్రిక మార్పులు చేయకుండానే, ఈ ప్యాకేజీ ద్వారా ఈ వ్యాన్‌కు మరింత ఆకర్షణీయమైన రూపాన్ని కల్పించింది. ఈ కొత్త యాక్సెసరీల ప్యాకేజీ, మారుతి సుజుకి ఈకో 5-సీట్ల ాజ, 5-సీట్ల ాజ జచీ+ వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది. ప్రామాణిక () వాహన ధర కంటే అదనంగా రూ. 20,000 చెల్లించడం ద్వారా దీనిని పొందవచ్చు. ఈ ప్యాకేజీ అసలు విలువ రూ. 37,000 అని కంపెనీ పేర్కొంది. అయితే దీనిని ప్రస్తుతం రూ. 19,999 ప్రత్యేక ధరకే విక్రయిస్తున్నట్లు తెలిపింది.మారుతి సుజుకి ఈకో స్టార్ ఎడిషన్ ప్యాకేజీలో ఏం ఉన్నాయి?: మారుతి ఈకో వాహనంలో కాస్తంత ప్రీమియం రూపాన్ని ఆశించే కొనుగోలుదారుల కోసం ఈ 'స్టార్ ఎడిషన్' ప్యాకేజీని రూపొందించారు. ఇందులో కారు బాహ్య (), అంతర్గత () భాగాలకు సంబంధించిన మొత్తం 18 ఉపకరణాలు () ఉన్నాయి. బాహ్య భాగం కోసం, ఈ ప్యాకేజీలో రియర్ స్పాయిలర్, గార్నిష్‌లతో కూడిన ఫాగ్ ల్యాంప్?లు, వీల్ కవర్లు, డోర్ వైజర్‌లు, మడ్ ఫ్లాప్‌లు క్రోమ్ బ్యాడ్జింగ్ వంటి ఎలిమెంట్లు ఉన్నాయి.మారుతి సుజుకి ఈకో స్టార్ ఎడిషన్ ప్యాకేజీలోని క్యాబిన్ ఉపకరణాలు: క్యాబిన్ విషయానికి వస్తే, మారుతి ఈ వాహనానికి సీటు కవర్లతో పాటు ఒక ఇంటీరియర్ స్టైలింగ్ కిట్‌ను కూడా జోడించింది. ఈ ప్యాకేజీతో పాటు, బాడీ రంగులోనే ఉండే బంపర్లను కూడా అందిస్తోంది. ఇది మెటాలిక్ గ్లిస్టనింగ్ గ్రే (మెటాలిక్ బ్రిస్క్ బ్లూ ( రంగులలో లభిస్తుంది.మారుతి సుజుకి ఈకో స్టార్ ఎడిషన్ ప్యాకేజీ ధరలు: ఈ కొత్త ప్యాకేజీ ధర, సాధారణ మారుతి ఈకో ధర కంటే కాస్త ఎక్కువగా ఉంది. దీని 5-సీట్ల ాజ వేరియంట్ ధర రూ. 5.54 లక్షలు (ఎక్స్-షోరూమ్) కాగా, 5-సీట్ల ాజ జచీ+ వెర్షన్ ధర రూ. 6.36 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ స్టార్ ఎడిషన్ ఎంపిక చేసిన మారుతి సుజుకి రీనా ఉల ద్వారా విక్రయించే అవకాశం ఉంది.

మారుతి సుజుకి ఈకో ఇంజిన్: ఈ ప్యాకేజీ కింద, సుజుకి ఈకోలో ఎటువంటి యాంత్రిక మార్పులు చేయలేదు. ఇప్పుడు ఈకో అదే 1.2-లీటర్ పెట్రోల్ ఇంజిన్‌ను వినియోగిస్తుంది. ఇది 81 ఎఫ్ట్రజూ శక్తిని, 105 టార్క్‌ను అందిస్తుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ గేర్‌బాక్స్?తో వస్తుంది.అంతేకాకుండా, ఈ ఇంజిన్ వేరియంట్‌లో కూడా లభిస్తుంది. పై నడుస్తున్నప్పుడు ఈ ఇంజిన్ 70.67 ఎఫ్ట్రజూ పవర్, 95 చీటార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీన్ని బట్టి చూస్తే, మారుతి ఈకో 'స్టార్ ఎడిషన్' ప్యాకేజీ ప్రధానంగా లుక్, యాక్ససరీలపైనే దృష్టి సారిస్తుందని అర్థమవుతుంది.మారుతి సుజుకి ఈకో భారత్‌లో సుజుకి అత్యంత మన్నికైన యుటిలిటీ వాహనాల్లో ఒకటిగా కొనసాగుతోంది. సింపుల్ లేఅవుట్, ప్రాక్టికల్ క్యాబిన్, తక్కువ రన్నింగ్ కాస్ట్ ఇమేజ్ కారణంగా కమర్షియల్ యూజర్లతో పాటు కొందరు ప్రైవేట్ కొనుగోలుదారులకు కూడా ఇష్టమైనదిగా కొనసాగుతోంది.

# 10వ సెంచరీతో చరిత్ర సృష్టించిన కింగ్ కోహ్లీ



ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) సంచలనం సృష్టించింది. బుధవారం రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్టేడియంలో జరిగిన ఉత్కంఠ పోరులో కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=)పై ఆర్‌సీబీ ఘనవిజయం సాధించింది. కింగ్ కోహ్లీ (105లి) ఆకాశమే హద్దుగా చెలరేగి సెంచరీ బాదడంతో, కేకేఆర్ విసిరిన 193 పరుగుల భారీ లక్ష్యాన్ని బెంగళూరు అలవోకగా ఛేదించింది. ఈ విజయంతో ఆర్‌సీబీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకోవడమే కాకుండా, రాయ్‌పూర్ స్టేడియం చరిత్రలోనే అత్యధిక పరుగుల ఛేజింగ్ రికార్డును నెలకొల్పింది.

అభిషేక్ శర్మ రికార్డు బద్దలు

ఈ మ్యాచ్ విరాట్ కోహ్లీ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. కేవలం 58 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసిన కోహ్లీ, టీ20 క్రికెట్ చరిత్రలో అత్యధిక సెంచరీలు బాదిన భారతీయ బ్యాటర్‌గా నిలిచాడు. కోహ్లీకి ఇది 10వ టీ20 సెంచరీ. ఇంతకుముందు ఈ రికార్డు 9 సెంచరీలతో ఉన్న అభిషేక్ శర్మ పేరిట ఉండేది. ఇప్పుడు ఆ రికార్డును విరాట్ అధిగమించాడు. ఐపీఎల్‌లో ఇది విరాట్‌కు 9వ సెంచరీ కావడం విశేషం. కేఎల్ రాహుల్, రోహిత్ శర్మ, సంజు శామ్సన్ చెరో 8 సెంచరీలతో ఈ జాబితాలో కోహ్లీ వెనుక ఉన్నారు.

రాయ్‌పూర్‌లో ఆర్‌సీబీ రికార్డు

రాయ్‌పూర్ మైదానంలో ఐపీఎల్ చరిత్రలోనే ఇది అతిపెద్ద రన్ చేజ్. విశేషమేమిటంటే, అంతకుముందు ఇదే సీజన్‌లో ముంబై ఇండియన్స్‌పై 167 పరుగులు ఛేజ్ చేసి ఆర్‌సీబీ నెలకొల్పిన రికార్డును, ఇప్పుడు మళ్ళీ ఆర్‌సీబీనే 193 పరుగులు ఛేజ్ చేసి బద్దలు కొట్టింది. విరాట్ కోహ్లీ ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 3 సిక్సర్లు ఉండగా, ఆర్‌సీబీ బ్యాటర్లు కేకేఆర్ బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టారు. వరుసగా రెండు మ్యాచుల్లో సున్నాకే అవుట్ అయిన కోహ్లీ, ఈసారి సెంచరీతో సమాధానం చెప్పడం అభిమానులకు కనువిందు చేసింది.

ప్లే ఆఫ్స్ లెక్కలేంటి?ఈ విజయంతో ఆర్‌సీబీ 16 పాయింట్లతో టేబుల్ టాప్‌లోకి వెళ్ళింది. అయితే టెక్నికల్‌గా ఆర్‌సీబీ ఇంకా ప్లే ఆఫ్స్ బెర్తును అధికారికంగా ఖరారు చేసుకోలేదు, కానీ దాదాపుగా చేరుకున్నట్లే. మరోవైపు కేకేఆర్ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, ఆ జట్టు ఇంకా రేసులో ఉంది. కోల్‌కతా తన మిగిలిన మూడు మ్యాచుల్లోనూ భారీ తేడాతో గెలిస్తే 15 పాయింట్లతో ప్లే ఆఫ్స్ చేరే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లో ఓడిపోయినప్పటికీ కేకేఆర్ బ్యాటర్ రఘువంశీ (71) ప్రదర్శన జట్టుకు ఆశలు కల్పిస్తోంది.

# ముంబై కెప్టెన్ మార్పుపై వస్తున్న వార్తల్లో నిజమెంత



ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ ప్రదర్శన అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ప్లేఆఫ్ రేసు నుంచి జట్టు త్వరగానే నిష్క్రమించడంతో, కెప్టెన్ హార్దిక్ పాండ్యా భవిష్యత్తుపై నీలినీడలు ముసురుకున్నాయి. అతడిని జట్టు నుంచి తొలగిస్తారని లేదా వేరే జట్టుకు ట్రేడ్ చేస్తారని రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. అయితే వాస్తవ పరిస్థితులను విశ్లేషిస్తే ముంబై మేనేజ్‌మెంట్ హార్దిక్‌ను వదులుకునే అవకాశం అస్సలు కనిపించడం లేదు. దానికి గల కారణాలను తెలుసుకుందాం.సొంత బిడ్డపై ముంబై మేనేజ్‌మెంట్‌కు ఉన్న నమ్మకంహార్దిక్ పాండ్యా ఒకప్పుడు ముంబై ఇండియన్స్ స్కౌటింగ్ నెట్‌వర్క్ ద్వారా వెలుగులోకి వచ్చిన ఆటగాడు. 2015లో బరోడా తరపున ఆడుతున్న హార్దిక్‌ను జాన్ రైట్ గుర్తించి ముంబై జట్టులోకి తీసుకువచ్చారు. అప్పటి నుంచి ముంబై సాధించిన నాలుగు టైటిల్ విజయాల్లో హార్దిక్ కీలక పాత్ర పోషించారు. కేవలం బ్యాటర్ గా ఉన్న అతడిని ఒక మ్యాచ్ విన్నర్ ఆల్ రౌండర్ గా తీర్చిదిద్దింది ముంబై మేనేజ్‌మెంటే. అతడి బలాలు, బలహీనతలు మేనేజ్‌మెంట్‌కు బాగా తెలుసు కాబట్టి, ఒక్క సీజన్ వైఫల్యంతో అతడిని వదులుకోవడానికి వారు సిద్ధంగా లేరు.భారత జట్టు కోసం నిరూపితమైన మ్యాచ్ విన్నర్

ఐపీఎల్ 2026లో హార్దిక్ గణంకాలు అంత ఆశాజనకంగా లేవు. ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో కేవలం 146 పరుగులు మాత్రమే చేసి, బౌలింగ్‌లోనూ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. అయితే అంతర్జాతీయ స్థాయిలో హార్దిక్ క్రేజ్ వేరు. ముఖ్యంగా 2024, 2026 టీ20 ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత జట్టులో హార్దిక్ పోషించిన పాత్ర అద్వితీయం. ఒత్తిడిలో ఎలా ఆడాలో తెలిసిన అతడి వంటి వరల్డ్ క్లాస్ ఆల్ రౌండర్ ను వదులుకోవడం అంటే ప్రత్యర్థి జట్టుకు పెద్ద అవకాశం ఇచ్చినట్లేనని ముంబై భావిస్తోంది. ప్రస్తుతానికి ప్రత్యామ్నాయ కెప్టెన్ ఎవరు? హార్దిక్‌ను తొలగిస్తే జట్టు బాధ్యతలు ఎవరికి ఇవ్వాలనేది ముంబై ముందున్న పెద్ద ప్రశ్న. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా వంటి దిగ్గజాలు ఉన్నప్పటికీ, వారంతా కెరీర్ ఆఖరి దశలో ఉన్నారు. అలాగే తరచుగా గాయాల బారిన పడే అవకాశం కూడా ఉంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఒక యువ నాయకుడిని వెతకాలి అంటే వచ్చే మెగా వేలం వరకు వేచి చూడాల్సిందే. అంతవరకు అనుభవం ఉన్న హార్దిక్ పాండ్యానే జట్టును నడిపించడం ముంబైకి సురక్షితమైన మార్గం.కేవలం ఆట పరంగానే కాకుండా, బ్రాండ్ విలువ పరంగా కూడా హార్దిక్ ముంబైకి ఎంతో ముఖ్యం. గుజరాత్ టైటాన్స్ నుంచి భారీ మొత్తంతో తిరిగి తెచ్చుకున్న ఆటగాడిని వెంటనే వదిలేయడం మేనేజ్‌మెంట్ వైఫల్యంగా మారుతుంది. అందుకే ఐపీఎల్ 2027లో కూడా హార్దిక్ పాండ్యా ముంబై జెర్సీలోనే కనిపించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# పిచ్‌పై దొరికిన గోల్డ్ చైన్.. ఆర్‌సీబీ ప్లేయర్ నిజాయితీకి ఫిదా అవుతున్న ఫ్యాన్స్



సాధారణంగా క్రికెట్ మ్యాచ్ అంటే సిక్సర్లు, ఫోర్లు, రికార్డుల గురించే మాట్లాడుకుంటాం. కానీ ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ), కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) మధ్య జరిగిన మ్యాచ్ ఒక వెరైటీ ఘటనతో వార్తల్లో నిలిచింది. పరుగుల వేట కంటే కూడా మైదానంలో ఒక ఆటగాడు చూపించిన నిజాయితీ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆర్‌సీబీ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ చేసిన పనికి నెటిజన్లు సెల్యూట్ చేస్తున్నారు.ఈ ఆసక్తికర ఉదంతం బెంగళూరు ఇన్నింగ్స్ సమయంలో జరిగింది. ఆర్‌సీబీ ఓపెనర్ జాకబ్ బెథెల్ ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో కార్తీక్ త్యాగి వేసిన షార్ట్ పిచ్ బంతిని ఎదుర్కొన్నాడు. ఆ బంతి వేగంగా వచ్చి బెథెల్ చేతికి తగిలి, ఆపై హెల్మెట్‌ను బలంగా తాకింది. ఆ దెబ్బకు తగిలిన షాక్‌లో బెథెల్ మెడలో ఉన్న బంగారు గొలుసు తెగి పిచ్‌పై పడిపోయింది. ఆ కంగారులో బెథెల్ 15 పరుగులకే అవుట్ అయి, తన చైన్ పడిపోయిన విషయం గమనించకుండానే పెవిలియన్‌కు వెళ్ళిపోయాడు.బెథెల్ అవుట్ అయిన తర్వాత క్రీజులోకి వచ్చిన దేవదత్ పడిక్కల్.. పిచ్‌పై పడి ఉన్న బంగారు గొలుసును చూశాడు. అది విలువైన బంగారు చైన్ అని గ్రహించిన పడిక్కల్, వెంటనే దాన్ని తీసుకుని అక్కడే ఉన్న అంపైర్లకు, మ్యాచ్ అధికారులకు అప్పగించాడు. ఒకవేళ పడిక్కల్ గమనించకపోతే, అది మట్టిలో కలిసిపోయేది లేదా షూ కింద పడి పాడైపోయేది. తన తోటి ఆటగాడి వస్తువును కాపాడటంలో పడిక్కల్ చూపిన చొరవను చూసి మైదానంలోని ఆటగాళ్లే కాకుండా, టీవీల్లో చూస్తున్న ప్రేక్షకులు కూడా ప్రశంసలు కురిపిస్తున్నారు.నిజాయితీ సంగతి పక్కన పెడితే, జాకబ్ బెథెల్ ఆటతీరు మాత్రం ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. ఫిలిప్ సాల్ట్ గాయం కారణంగా జట్టులోకి వచ్చిన బెథెల్.. ఇప్పటివరకు ఆడిన 6 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 85 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో అతని అత్యధిక స్కోరు 27 పరుగులు మాత్రమే. ఓపెనర్‌గా భారీ స్కోర్లు చేయాల్సిన సమయంలో వరుసగా విఫలమవ్వడం బెంగళూరుకు మైనస్‌గా మారుతోంది. అయితే ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీ ఘనవిజయం సాధించడంతో ఆ లోటు కాస్త మెరుగుపడింది.

# ఓరీ దేవుడో.. ఇకపై తగ్గడు కష్టమే.



పసిడి మరింత ప్రియంగా మారుతోంది..గత ఏడాది కాలంగా భగ్గుమన్న బంగారం.. 2026 ఆరంభం నుంచి సామాన్య, మధ్య తరగతి ప్రజల్లో కొత్త ఆశలు కలిగించింది. గోల్డ్ పతనం దిశగా పయనిస్తూ కొనుగోలు దారులను ఊరించింది. ధరలు మరింత తగ్గుతాయని కూడా కొందరు మార్కెట్ వర్గాలు చెప్పుకొచ్చాయి. దాంతో చాలా మంది బంగారం ధర మరింత తగ్గుతుందని కొండంత ఆశతో ఎదురు చూస్తున్నారు. అలాంటి వారందరికీ షాక్ ఇస్తూ.. కేంద్ర ప్రభుత్వం బాంబు పేల్చింది. పసిడిపై దిగుమతి సుంకాలను అమాంతం పెంచేసింది. వెండి, ప్లాటినమ్, ఇతర విలువైన లోహాలు కూడా దీని పరిధిలోకి చేర్చింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ నోటిఫికేషన్ విడుదల చేసింది. పెంచిన ట్యాక్స్ మే13 నుంచే అమలు అయ్యేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ దెబ్బకు బంగారం, వెండి రేట్లు ఆకాశానికి ఎగబాకాయి.భారతదేశంలో బంగారానికి ఎప్పుడూ మంచి డిమాండ్ ఉంటుంది. నేడు దేశంలోని వివిధ మార్కెట్లలో బంగారం ధరల వివరాలను పరిశీలిస్తే, అంతర్జాతీయ మార్కెట్ సంకేతాల వల్ల ధరల్లో హెచ్చుతగ్గులు నమోదు అవుతున్నాయి. ఈ రోజుల్లో బంగారం, వెండి ధరలు నిరంతరం మారుతూ పెట్టుబడిదారులను ఆశ్చర్యపరుస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ రోజు కూడా బంగారం, వెండి ధరలు మారుతూనే ఉన్నాయి. కాబట్టి, ఈ రోజు భారతదేశంలోని ప్రధాన నగరాల్లోని తాజా బంగారం, వెండి ధరలను తెలుసుకుందాం.భారతదేశంలో ఈ రోజు 24 క్యారెట్ల బంగారం ధర 10గ్రాములు రూ.1,62,010లకు పడిపోయింది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర 10గ్రాములు రూ. 1,48,510లకు చేరింది. దేశంలోని ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,63,680, 22 క్యారెట్ల ధర రూ.1,50,010 ఉంది. వెండి కిలో ధర రూ.3,20,100 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,62, 160, 22 క్యారెట్ల ధర రూ.1,48,660 గా ఉంది. వెండి కిలో ధర రూ.3,10,100 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,62,010, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,48,510 ఉంది. వెండి కిలో ధర రూ.3,10,100 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,62,010, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,48,510 ఉంది. వెండి కిలో ధర రూ.3,10,100 లుగా ఉంది. కోల్‌కత్తాలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,62,010, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,48,510 ఉంది. వెండి కిలో ధర రూ.3,30,100 లుగా ఉంది. హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,62,010, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,48,510 ఉంది. వెండి కిలో ధర రూ.3,20,100 లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,62,010, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,48,510 ఉంది. వెండి కిలో ధర రూ.3,20,100 లుగా ఉంది.బంగారం ఇలా ఉంటే, నిన్నటితో పోల్చితే వెండి కిలోపై మరో రూ.100 లు పెరిగింది. దీంతో గ్రాము వెండి ధర రూ. 320.10 లు ఉండగా, కేజీ ఏకంగా రూ.3,20,100కు చేరింది.ఇకపోతే, మార్కెట్ నిపుణల అభిప్రాయం ప్రకారం బంగారం, వెండి ధరలను ప్రభావితం చేసే అంశాలు అనేకం ఉన్నాయి. అందులోబంగారం ధరలు కేవలం స్థానిక డిమాండ్‌పైనే కాకుండా పలు అంతర్జాతీయ అంశాలపై ఆధారపడి ఉంటాయి.ండి. ఇది బంగారం స్వచ్ఛతకు గ్యారెంటీ ఇస్తుంది. అలాగే, వేర్వేరు జ్యువెలరీ షాపుల్లో మేకింగ్ ఛార్జీలు (తయారీ ఖర్చులు) భిన్నంగా ఉంటాయి కాబట్టి, కొనే ముందు ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవడం ఉత్తమం.ప్రస్తుత ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో, బంగారంపై పెట్టుబడి పెట్టడం సురక్షితమైన మార్గమని నిపుణులు

# ఇల్లు ఇలా కొన్నారనుకోండి.! అప్పుల పాలు అయిపోతారు.



నేటికాలంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం లేదా ఇతర స్థిరమైన ఉద్యోగం రాగానే చాలామంది చేసే మొదటి పని హోమ్ లోన్ కోసం దరఖాస్తు చేయడం. అయితే, ఇది ఎల్లప్పుడూ సరైన నిర్ణయం కాకపోవచ్చని బిజినెస్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇల్లు కొనడం అనేది కేవలం ఒక డ్రీమ్ మాత్రమే కాదు, అది ఒక పెద్ద ఆర్థిక బాధ్యత. అందుకే అఫోర్డబిలిటీ అనేది ఇక్కడ చాలా ముఖ్యం. కెరీర్ ప్రారంభంలోనే భారీ ఈఎంఐ భారం నెత్తి మీద వేసుకుంటే, అది మీ స్వేచ్ఛను హరిస్తుంది.ఉదాహరణకు, మీకు బెటర్ శాలరీతో వేరే సిటీలో ఆఫర్ వచ్చినా లేదా ఉద్యోగం వదిలేసి ఏదైనా కొత్తగా చేయాలన్నా ఈ ఈఎంఐలు మీకు అడ్డుగోడలా మారుతాయి. మీ శాలరీలో 30 శాతం నుండి గరిష్టంగా 40 శాతం మించి ఈఎంఐ ఉండకూడదని సూచించారు. ఒకవేళ మీ శాలరీ రూ. 1 లక్ష అయితే, మీ ఈఎంఐ రూ. 40 వేలు దాటకూడదు. ఈ ప్రాథమిక సూత్రం పాటిస్తే మీ ఆర్థిక భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది. అంతకంటే ఎక్కువ ఉంటే అది మీ ఆర్థిక భద్రతను ప్రమాదంలో పడేస్తుంది. అయితే, బాగా అభివృద్ధి చెందుతున్న ఏరియాలలో ఇల్లు కొనడం వల్ల లాభం కూడా ఉంటుంది. ఏ ఏరియాల్లో భూమి రేట్లు వేగంగా పెరుగుతాయో గమనించి ఇన్వెస్ట్ చేస్తే, అద్భుతమైన ప్రాపర్టీ అప్రిసియేషన్ పొందవచ్చని చెబుతున్నారు. మీకు 20 శాతం నుండి 40 శాతం వరకు డౌన్ పేమెంట్ చేసే అవకాశం ఉండి, మీరు ఉంటున్న సిటీలోనే పర్మనెంట్‌గా ఉండాలనుకుంటే ఇల్లు కొనడం మంచిదే. కానీ కేవలం సమాజం కోసం లేదా సెంటిమెంట్ కోసం అప్పుల ఊబిలోకి వెళ్లడం సరికాదు. కెరీర్ మధ్యలో, అంటే 30-35 ఏళ్ల వయస్సులో ఇల్లు కొనడం మరింత తెలివైన నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు. అప్పటికి మీ ఆర్థిక స్థితి, కెరీర్‌పై మీకు పూర్తి అవగాహన వస్తుంది.

# అమూల్ బాటలో మరో పాల కంపెనీ.. లీటర్‌కు 2 రూపాయలు పెంపు..!



పెరుగుతున్న సేకరణ ఖర్చులకు ప్రతిస్పందనగా మదర్ డెయిరీ పాల ధరలను పెంచింది. వివిధ రకాల పాలపై లీటరుకు రూ.2 చొప్పున పెంచుతున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ కొత్త ధరలు 2026 మే 14, గురువారం నుంచి అమల్లోకి వస్తాయి. బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో గత ఏడాది కాలంలో రైతుల నుంచి పాలు కొనుగోలు చేసే ఖర్చు సుమారు 6 శాతం పెరిగిందని కంపెనీ తెలిపింది. వినియోగదారులపై భారాన్ని తగ్గించడానికి చాలా కాలం పాటు ధరలను తక్కువగా ఉంచామని, కానీ ఇప్పుడు పెరుగుతున్న ఖర్చుల కారణంగా ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని కంపెనీ పేర్కొంది. మదర్ డెయిరీకి ముందు అముల్ కూడా లీటరుకు రూ.2 చొప్పున పాల ధర పెంపును ప్రకటించింది. కంపెనీ ప్రకారం, చివరిసారిగా పాల ధరను ఏప్రిల్ 2025లో మార్చారు. తమ పాల అమ్మకాల ఆదాయంలో సుమారు 75 నుండి 80 శాతం వరకు రైతులకు చెల్లిస్తున్నామని కంపెనీ వివరించింది. అందువల్ల ఈ ధర పెంపు రైతులు, వినియోగదారులు ఇద్దరి ప్రయోజనాలకు మేలు చేస్తుందని తెలిపింది.

మదర్ డెయిరీకి ముందు అముల్ కూడా లీటరుకు రూ.2 చొప్పున పాల ధర పెంపును ప్రకటించింది. కంపెనీ ప్రకారం, చివరిసారిగా పాల ధరను ఏప్రిల్ 2025లో మార్చారు. తమ పాల అమ్మకాల ఆదాయంలో సుమారు 75 నుండి 80 శాతం వరకు రైతులకు చెల్లిస్తున్నామని కంపెనీ వివరించింది. అందువల్ల ఈ ధర పెంపు రైతులు, వినియోగదారులు ఇద్దరి ప్రయోజనాలకు మేలు చేస్తుందని తెలిపింది. కొత్త పాల ధరలు: కొత్త ధరల ప్రకారం, ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో లూజ్ టోన్డ్ మిల్క్ గతంలో లీటరుకు రూ.56 ఉండగా, ఇప్పుడు అది రూ.58కి చేరింది. ఫుల్-క్రీమ్ మిల్క్ పౌచ్‌ల ధర లీటరుకు రూ.72కి పెరిగింది. టోన్డ్ మిల్క్ ధర లీటరుకు రూ.58 నుండి రూ.60కి పెరిగింది. డబుల్ టోన్డ్ మిల్క్ ఇప్పుడు లీటరుకు రూ.54కే లభిస్తుంది. అంతేకాకుండా ఆవు పాల ధర కూడా లీటరుకు రూ.60 నుండి రూ.62కి పెరిగింది.

కొత్త పాల ధరలు: కొత్త ధరల ప్రకారం, ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో లూజ్ టోన్డ్ మిల్క్ గతంలో లీటరుకు రూ.56 ఉండగా, ఇప్పుడు అది రూ.58కి చేరింది. ఫుల్-క్రీమ్ మిల్క్ పౌచ్‌ల ధర లీటరుకు రూ.72కి పెరిగింది. టోన్డ్ మిల్క్ ధర లీటరుకు రూ.58 నుండి రూ.60కి పెరిగింది. డబుల్ టోన్డ్ మిల్క్ ఇప్పుడు లీటరుకు రూ.54కే లభిస్తుంది. అంతేకాకుండా ఆవు పాల ధర కూడా లీటరుకు రూ.60 నుండి రూ.62కి పెరిగింది.మదర్ డెయిరీ ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో ప్రతిరోజూ సుమారు 35 లక్షల లీటర్ల పాలను విక్రయిస్తుంది. పాల ఉత్పత్తులు, వంట నూనెల కోసం ఉన్న బలమైన డిమాండ్ కారణంగా, గత ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీ టర్నోవర్‌లో 17 శాతం పెరుగుదలను సాధించి రూ.20,300 కోట్లకు చేరుకుంది. ఇదిలా ఉండగా, రైతులకు ఎక్కువ చెల్లింపులు చేస్తున్నామని, ఇది ఉత్పత్తిని కొనసాగించడంలో సహాయపడుతుందని అముల్ పేర్కొంది. పాలు ఒక నిత్యావసర నిత్యావసర వస్తువు కాబట్టి, ఈ పెరుగుదల గృహ బడ్జెట్లపై ప్రభావం చూపుతుంది.

శుక్రవారం, మే, 15, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక





## ఇన్ స్టా గ్రామ్‌లో దుమ్ములేపిన విజయ్ దేవరకొండ, రష్మిక.

స్టార్ హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందన్న ఇటీవలే పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. గతకొంతకాలంగా ప్రేమలో ఉన్న ఈ ఇద్దరూ ఇటీవలే పెళ్లి చేసుకొని ఒక్కటయ్యారు. పెళ్లి తర్వాత ఈ ఇద్దరూ ఎవరి సినిమాలతో వారు బిజీగా ఉన్నారు. ఇదిలా ఉంటే ఈ ఇద్దరూ సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటారు. ఈ ఇద్దరికీ మిలియన్స్ కొద్దీ ఫాలోవర్స్ ఉన్నారు. తాజాగా విజయ్, రష్మిక ఓ నయా రికార్డ్ క్రియేట్ చేశారు. విజయ్ దేవరకొండ, రశ్మిక కలిసి నటిస్తున్న యాడ్స్ ఇన్ స్టాగ్రామ్ లైక్స్ లో గ్లోబల్ రికార్డ్స్ క్రియేట్ చేస్తున్నాయి.ఈ జంటకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదరణను ఈ లైక్స్ తెలియజేస్తున్నాయి. విరోష్ జోడి ఇటీవల కలిసి చేసిన ఎయిర్ బీఎన్ బీ కపుల్ యాడ్ కు ఇన్ స్టాగ్రామ్ లో 9.1 మిలియన్ పైగా లైక్స్ వచ్చాయి. ఈ లైక్స్ ఇంకా పెరుగుతున్నాయి. ఇన్ స్టాగ్రామ్ లో ఒక యాడ్ కు వరల్డ్ వైడ్ గా వచ్చిన సెకండఇన్ స్టాగ్రామ్ లైక్స్ లో గ్లోబల్ రికార్డ్స్ క్రియేట్ చేస్తున్నాయి.ఈ జంటకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదరణను ఈ లైక్స్ తెలియజేస్తున్నాయి. విరోష్ జోడి ఇటీవల కలిసి చేసిన ఎయిర్ బీఎన్ హయ్యెస్ట్ లైక్స్ ఇవే కావడం గమనార్హం. ఫస్ట్ హయ్యెస్ట్ లైక్డ్ పోస్ట్ కూడా విరోష్ చేసిందే కావడం విశేషం. వీరి వెడ్డింగ్ టైమ్ లో ఎండార్స్ చేసిన మాన్యవార్ యాడ్ 11.5 మిలియన్ కు పైగా లైక్స్ తో హయ్యెస్ట్ లైక్డ్ యాడ్ పోస్ట్ గా గ్లోబల్ రికార్డ్ క్రియేట్ చేసింది.

నాన్న ఉన్నా లేనట్టే.. అమ్మకు అన్నం కూడా పెట్టలేదు..!

సౌందర్య కాదు.. వెంకటేష్‌తో ఆరు సినిమాలు.. అన్నీ సూపర్ హిట్లే.. ఈ హీరోయిన్ ఎవరో తెలుసా.?విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ఇటీవలే వివాహబంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే.. గతకొన్నాళ్ళుగా ప్రేమలో ఉన్న విజయ్ రష్మిక ఎట్టకేలకు పెళ్లి చేసుకోవడంతో అభిమానులు ఆనందంలో తేలిపోతున్నారు. వీరి వివాహం ఉదయ్ పూర్ లో ఫిబ్రవరి 26న గ్రాండ్ గా జరిగిందిఈ పోస్ట్ కు 104 మిలియన్ వ్యూస్ రావడం మరో రికార్డ్ గా చెప్పుకోవచ్చు. ఫుట్ బాల్ స్టార్స్ మెస్సి, రొనాల్డో కలిసి చేసిన లూయిస్ వ్యూటన్ యాడ్ పోస్ట్ కు మించిన లైక్స్ విరోష్ చేసిన మాన్యవార్ కపుల్ యాడ్ పోస్ట్ కు దక్కాయి. వరల్డ్ వైడ్ సోషల్ మీడియాలో అడ్వర్టయిజింగ్ లో విరోష్ జోడి ఇలా ు. వీరి వివాహం ఉదయ్ పూర్ లో ఫిబ్రవరి 26న గ్రాండ్ గా జరిగిందిఈ పోస్ట్ కు 104 మిలియన్ వ్యూస్ రావడం మరో రికార్డ్ గా చెప్పుకోవచ్చు. ఫుట్ బాల్ స్టార్స్ మెస్సి, రొనాల్డో కలిసి చేసిన లూయిస్ వ్యూటన్ యాడ్ పోస్ట్ కు మించిన లైక్స్ విరోష్ చేసిన మాన్యవార్ కపుల్ యాడ్ పోస్ట్ కు దక్కాయి. వరల్డ్ వైడ్ సోషల్ మీడియాలో అడ్వర్టయిజింగ్ లో విరోష్ జోడరికార్డ్స్ క్రియేట్ చేస్తోంది. ఈ రికార్డ్ స్థాయి లైక్స్ విజయ్, రశ్మిక చేస్తున్న యాడ్స్ కు గ్లోబల్ రీచ్ తీసుకొస్తున్నాయి. విజయ్, రశ్మిక జోడి త్వరలో "రణబాలి" చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించబోతున్నారు.



## అదృష్టం అంటే ఈ అమ్మడిదే.. ఇండస్ట్రీ పట్టించుకోకపోయినా

హనీ రోజ్

సినిమాల్లో హీరోయిన్‌గా రాణించడం అంత ఈజీ కాదు..ఎంతో మందిముద్దుగుమ్మలు ప్రస్తుతం ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. కానీ కొంతమంది భామలు మాత్రం ఈ రేస్ లో వెనకబడిపోతున్నారు. కొందరు హీరోయిన్స్ ఓవర్ నైట్ లో స్టార్ డమ్ తెచ్చుకుంటున్నారు. ఒకే ఒక్క సినిమాతో రాత్రికి రాత్రి పాపులర్ అయిన ముద్దుగుమ్మలు చాలా మంది ఉన్నారు. వారిలో ఈ అమ్మడు ఒకరు. ఒకే ఒక్క సినిమాతో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ కూడా ఒకే ఒక్క సినిమాతో పాపులర్ అయ్యింది. అంతకు ముందు ఎన్నో సినిమాల్లో నటించిన రాని గుర్తింపు ఒకే ఒక్క సినిమాతో క్రేజ్ తెచ్చుకుంది. ఒకే సినిమాతోనే కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చింది ఈ ముద్దుగుమ్మ. ఆమె ఎవరో కాదు మలయాళ ముద్దుగుమ్మ హనీ రోజ్. మలయాళ ఇండస్ట్రీకి చెందిన ఈ అమ్మడు అక్కడ కొన్ని సినిమాల్లో నటించింది. మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ కూడా ఒకే ఒక్క సినిమాతో పాపులర్ అయ్యింది. అంతకు ముందు ఎన్నో సినిమాల్లో నటించిన రాని గుర్తింపు ఒకే ఒక్క సినిమాతో క్రేజ్ తెచ్చుకుంది. ఒకే సినిమాతోనే కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చింది ఈ ముద్దుగుమ్మ. ఆమె ఎవరో కాదు మలయాళ ముద్దుగుమ్మ హనీ రోజ్. మలయాళ ఇండస్ట్రీకి చెందిన ఈ అమ్మడు అక్కడ కొన్ని సినిమాల్లో నటించింది. తెలుగులో నటసింహం నందమూరి బాలకృష్ణ సరసన వీరసింహారెడ్డి సినిమాలో నటించింది. చూడటాన్ని ముద్దుగా బొద్దుగా ఉండే ఈ చిన్నది ఒకప్పుడు నటించిన సినిమాలు పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. బాలయ్య సినిమా తర్వాత ఈ చిన్నది తెలుగులో మరో సినిమాలో కనిపించలేదు.ఇక సోషల్ మీడియాలో హనీ రోజ్ ఎంత యాక్టివ్ గా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.తెలుగులో నటసింహం నందమూరి బాలకృష్ణ సరసన వీరసింహారెడ్డి సినిమాలో నటించింది. చూడటాన్ని ముద్దుగా బొద్దుగా ఉండే ఈ చిన్నది ఒకప్పుడు నటించిన సినిమాలు పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. బాలయ్య సినిమా తర్వాత ఈ చిన్నది తెలుగులో మరో సినిమాలో కనిపించలేదు.ఇక సోషల్ మీడియాలో హనీ రోజ్ ఎంత యాక్టివ్ గా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.అభిమానులు ఏ మాత్రం డిస్సప్పాయింట్ అవ్వకుండా తన గ్లామరస్ ఫొటోలతో కవ్విస్తుంది ఈ చిన్నది. సినిమాల కంటే షాపింగ్ మాల్స్ ఓపెనింగ్స్ తోనే ఎక్కువగా గడిపేస్తుంది హనీరోజ్. ప్రస్తుతం రాచెల్ అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకొని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ అమ్మడిని ఇండస్ట్రీ పెద్దగా పట్టించుకోవడం లేదనే చెప్పాలి. అభిమానులు ఏ మాత్రం డిస్సప్పాయింట్ అవ్వకుండా తన గ్లామరస్ ఫొటోలతో కవ్విస్తుంది ఈ చిన్నది. సినిమాల కంటే షాపింగ్ మాల్స్ ఓపెనింగ్స్ తోనే ఎక్కువగా గడిపేస్తుంది హనీరోజ్. ప్రస్తుతం రాచెల్ అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకొని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.



## ఒకప్పుడు లవర్ బాయ్..

తెలుగు చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు చాక్లెట్ బాయ్‌గా, లవర్ బాయ్‌గా అలరించిన హీరో ఆర్యన్ రాజేష్ ఎందుకు సినిమాలకు దూరంగా ఉన్నారో ఆయన సోదరుడు, ప్రముఖ నటుడు అల్లరి నరేష్ ఒక ఇంటర్వ్యూలో వివరించారు. ఆర్యన్ రాజేష్ సినిమాలను పూర్తిగా వదిలేయలేదని, సరైన అవకాశం కోసం వేచి చూస్తున్నారని నరేష్ స్పష్టం చేశారు. అల్లరి నరేష్ మాట్లాడుతూ.. చిత్ర పరిశ్రమలో ఏ నటుడి కెరీర్ అయినా వారి మునుపటి సినిమా సాధించిన విజయం, వసూళ్లపై ఆధారపడి ఉంటుంది. వరుసగా ఆశించిన స్థాయిలో విజయాలు అందకపోవడం వల్ల తెలియకుండానే కొంత గ్యాప్ వచ్చిందని, ఆ గ్యాప్ కాస్తా పరిశ్రమకు ఆయనను కొంచెం దూరం చేసిందని తెలిపారు. ప్రస్తుతం అనేక కథలు వింటున్నారు, కానీ ఆయనను ఎగ్జైట్ చేసే పాత్రలు దొరకడం లేదు. ఏదో ఒకటి చేయాలని కాకుండా, 'ధ్రువ' సినిమాలో అరవింద స్వామి పోషించిన పాత్రలాగా చాలా క్లాసీగా, సటిల్ విలనిజం ఉండే పాత్రలు చేయాలని ఆయన కోరుకుంటున్నారు. కేవలం ఐదు నిమిషాలు కనిపించి వెళ్ళిపోయే పాత్రలు చేయడం ఆయనకు ఇష్టం లేదని నరేష్ పేర్కొన్నారు. ఆర్యన్ రాజేష్ స్వతహాగా చాలా రిజర్వ్‌డ్, సిగ్గుపడే స్వభావం కలవారు అని అన్నారు. తనలాగా అందరితో త్వరగా కలిసిపోలేరని, ఒక వ్యక్తితో కనీసం 10-15 రోజులు ప్రయాణం చేస్తే తప్ప ఆయన ఓపెన్ అవ్వరని నరేష్ వివరించారు.ర్యన్ రాజేష్ సినిమాలను మానేయలేదని, కేవలం ఒక ఇంపాక్ట్‌ఫుల్ రోల్ కోసం ఎదురుచూస్తున్నారని నరేష్ స్పష్టం చేశారు. ఒక మంచి కథ, బలమైన పాత్ర లభిస్తే ఆర్యన్ రాజేష్ మళ్ళీ వెండితెరపై మెరవడం ఖాయమని ఆయన మాటల ద్వారా అర్థమవుతోంది. ప్రస్తుతం ఆయన తన తమ్ముడు నరేష్‌తో, ఇతర మిత్రులతో కలిసి హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో నివసిస్తున్నారు.



## నా ఫస్ట్ లవ్ అప్పుడే జరిగింది.. అతడు నేనంటే ఇష్టమన్నాడు..

సినీరంగంలో అగ్ర కథానాయికగా ఓ వెలుగు వెలిగిన హీరోయిన్లలో అనుష్క శెట్టి. పాన్ ఇండియా లెవల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. సూపర్ సినిమాతో మొదలైన ఆమె ప్రయాణం.. అరుంధతి మూవీతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. బాహుబలి సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న అనుష్క.. గ్లామర్ పాత్రలే కాకుండా లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతోనూ మెప్పించింది. అసలు పేరు స్వీటి శెట్టి. కానీ సినిమాల్లోకి వచ్చాకా దర్శకుడు పూరి జగన్నాథ్, హీరో నాగార్జున కలిసి ఆమెకు అనుష్క అనే పేరును నామకరణం చేశారు. సినిమాల్లోకి రాకముందు అనుష్క యోగా టీచర్ గా పనిచేసింది. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో, అక్కినేని నాగార్జున సరసన నటించిన 'సూపర్' (2005) సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'విక్రమార్కుడు' (2006) సినిమాతో ఈమెకు మంచి బ్రేక్ లభించింది. అలాగే అరుంధతి మూవీతో అనుష్కకు స్టార్ డమ్ వచ్చింది.కోడి రామకృష్ణ దర్శకత్వంలో వచ్చిన ఫాంటసీ చిత్రం 'అరుంధతి' (2009) లో జేజమ్మగా అనుష్క చూపించిన నటన ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది. ఈ సినిమాకు గాను ఆమె నంది స్పెషల్ జ్యూరీ అవార్డు, ఫిలింఫేర్ ఉత్తమ నటి అవార్డులను అందుకున్నారు. ఆ తర్వాత 'రుద్రమదేవి', 'భాగమతి' వంటి చిత్రాలు ఆమె స్టార్ ఇమేజ్‌ను మరింత పెంచాయి. ఇదిలా ఉంటే ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటున్న అనుష్క.. గతంలో ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి.

అనుష్క శెట్టి ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం, సహచర నటీనటుల గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఆమెకు ఇష్టమైన హీరోయిన్స్ జాబితాలో త్రిష, నయనతార ఉన్నారని తెలిపారు. భూమికను తన కుటుంబ సభ్యురాలిగా భావిస్తానని పేర్కొన్నారు. హీరోల విషయానికి వస్తే, నాగార్జున అత్యంత పాజిటివ్ వ్యక్తి అని, సుమంత్ తో పని చేయడం చాలా సౌకర్యంగా ఉంటుందని అనుష్క వెల్లడించారు. తన వ్యక్తిగత బలహీనత గురించి ప్రస్తావిస్తూ, తాను ఫోన్‌ను సైలెంట్‌లో పెట్టడం వల్ల తరచుగా అందుబాటులో ఉండనని, ఇది తనపై వచ్చే పెద్ద ఫిర్యాదు అని అంగీకరించారు. తన తొలి ప్రపోజల్ గురించి అడగ్గా, అది పాఠశాలలో ఆరో తరగతిలో ఉండగా జరిగిందని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో క్లాస్‌మేట్ అయిన ఒక అబ్బాయి నువ్వంటే నాకు చాలా ఇష్టం అని చెప్పగా, ఓకే అని బదులిచ్చానని అనుష్క నవ్వుతూ వివరించారు.

## అందుకే సినిమాలకు దూరంగా ఉన్నాను..



వేణు తొట్టెంపూడి.. తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఎన్నో సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు వేణు. ఒకప్పుడు వరుసగా సినిమాలతో అలరించిన వేణు.. ఆ తర్వాత సినిమాలకు బ్రేక్ ఇచ్చారు వేణు. ఆ తర్వాత సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి సినిమాలు వెబ్ సిరీస్ లతో ఆకట్టుకున్నారు వేణు. వేణు గతంలో ఓ ఇంటర్వ్యూలో అనేక విషయాలను పంచుకున్నారు. సినిమాలకు దూరంగా ఉండటానికి కొన్ని అనివార్య కారణాలు ఉన్నాయని వేణు తొట్టెంపూడి తెలిపారు. ఈ బ్రేక్ సమయంలో, ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో, కుటుంబంతో గడపడానికి సమయం దొరికిందని ఆయన పేర్కొన్నారు. ఈ కాలంలో ఓటీటీ వేదికలలో మంచి కంటెంట్‌ను చూసి, ఇతర నటుల అద్భుతమైన నటనను చూసి తిరిగి నటించాలనే కోరిక పెరిగిందని ఆయన పంచుకున్నారు. "మనం కూడా చేయాలి కదా" అనే చిన్న ఆలోచన నుండే ఆయన పునరాగమనం మొదలైంది.రామారావు ఆన్ డ్యూటీ ప్రాజెక్ట్ అనుకోకుండా తన వద్దకు వచ్చిందని వేణు తెలిపారు. దర్శకుడు శరత్ మండవ మరియు ఎస్.ఎల్.వి. బ్యానర్ ప్రతినిధులు మొదట్లో సంప్రదించినప్పుడు, తాను నటనకు దూరంగా ఉన్నానని చెప్పి తిరస్కరించానని ఆయన గుర్తుచేసుకున్నారు. అయితే, దర్శకుడు శరత్ మండవ పట్టుదలతో "మీరు సినిమా చేయకపోయినా పర్వాలేదు, కానీ మిమ్మల్ని

Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangana - 509209, Publisher, Owner And Printer, Gundur Shyam ,
Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com Ph 9441946907